ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 27 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 170 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధనన్టష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

26న పార్లమెంట్ ఉభయసభల ప్రత్యేక సమావేశం

న్యూఢిల్లీ,అక్టోబర్26(ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ స్వీకరణ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక ఉమ్మడి సమావేశం జరిగే అవకాశం ఉందని శనివారం అధికారులు వెల్లడించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ రజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26న అది అమలులోకి వచ్చింది.

మిగతా 2లో..

అమెరికాలో అక్రమంగా భారతీయుల తిష్ట

ప్రత్యేక విమానంలో వెనక్కిపంపిన యూఎస్

వాషింగ్టన్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్ఎస్) ప్రయత్నిస్తుంది. ఇందులోభాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డీహెచ్ఎస్

మిగతా 2లో..

స్కిల్స్ యూనివర్సిటీకి మెగా అడుగులు

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ

ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న మెగా

కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 200కోట్లు కేటాయింపు

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది. సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మెఘా కంపెనీ

మిగతా 2లో..

సన్నవడ్లకు రూ.500 బోనస్

- ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు
- మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
- ఉద్యోగులకు రెండు డీఏల చెల్లింపు
- ములుగులో గిరిజన వర్సిటీకి 211 ఎకరాల భూమి
- గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం
- పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,

మిగతా 2లో..

కమీషన్లకోసమే కాళేశ్వరం నిర్మాణం

అన్నికేసులపైనా విచారణ సాగుతున్నాయి

- అవినీతి నేతలను ఎవ్వరినీ వదిలే ప్రసక్తిలేదు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది
- కేబినేట్ విస్తరణ అధిష్ఠానం, సిఎం చూస్తారు
- త్వరలోనే పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడతాం
- మీడియాతో ఇష్టగోష్టిలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టారని.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు.

న్యూఢిల్లీ,అక్టోబర్26(ప్రజాజ్యోతి): మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించుకున్నారని

మిగతా 2లో..

నిన్న భార్యలు, ఇవాళ ఏకంగా పోలీసులు

వరంగల్ జిల్లా మామునూరులో రోడ్డెక్కిన ఖాకీలు

- నల్లగొండ జిల్లా అన్నెపర్తిలోనూ పోలీసుల ఆందోళన
- ఇబ్రహీంపట్నం, మంచిర్యాలలో ఫ్యామిలీల ధర్నా
- ఆందోళనలతో మిన్నంటుతున్న బెటాలియన్లు
- వరుస నిరసనలతో పోలీసుశాఖ ఉక్కిరి బిక్కిరి
- ఒకే పోలీస్ విధానంకోసం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు
- పోలీసుల ఆందోళనల వెనక కుట్రలు
- పోలీస్ ఉన్నతాధికారుల అనుమానం
- ఆందోళనలుచేస్తే కఠినచర్యలు తప్పవు
- రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రకటన విడుదల

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరులో 4వ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన చేపట్టారు. మామునూరు బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. ఆందోళనల నేపథ్యంలో నల్గొండ గ్రామీణ ఎస్ఐ సైదాబాబుకు నిరసన సెగ తగిలింది. ఎస్ఐ గోబ్యాక్ అంటూ 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు నినాదాలు చేశారు. పోలీసుల కుటుంబసభ్యులపై సైదాబాబు దురుసుగా

మిగతా 12లో..

రేవంత్ వైఖరి వల్లనే పోలీసులు రోడ్డెక్కారు

- వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత సిఎందే
- హోంమంత్రి లేకపోవడం వల్లనే ఈ సమస్యలు
- మీడియాతో మాజీమంత్రులు సబిత, సునీత

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి వైఖరి వల్లనే కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్డెక్కాల్సి వచ్చిందని మాజీ మంత్రులు, బీఆర్ఎస్ మహిళా నేతలు సబిత

మిగతా 12లో..

కొడంగల్ నుంచే రేవంత్ పతనం

కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్

సిఎం సోదరులు దండుపాళ్యం బ్యాచ్

బోనస్ దేవుడెరుగు.. మద్దతుకే దిక్కులేదు

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు.

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమీషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో

ఫిబ్రవరి 12నుంచి మేడారం మినీ జాతర

ములుగు,అక్టోబర్26(ప్రజాజ్యోతి): దక్షిణభారత కుంభమేళాగా ఖ్యాతిగాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సారలమ్మల మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి నాలుగు రోజులపాటు ఈ మినీ జాతర జరగనుంది. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర జరుగుతుండగా.. అధిక సంఖ్యలో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వనంలో కొలువైన వనదేవతలు జనం మధ్యకు రావడంతో అడవి అంతా జనసంద్రమవుతుంది. మహా జాతర జరిగిన మరుసటి సంవత్సరం చిన్న జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇవాళ సమావేశమైన పూజారులు.. మినీ జాతర తేదీలను ప్రకటించారు.

మిగతా 2లో..

ఇందిరమ్మ లబ్దిదారులకోసం ప్రత్యేక యాప్

యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్న పొంగులేటి

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్దిదారుల

మిగతా 2లో..

ఐఎఎస్ అమోయ్ కుమార్ లీలలు

ఈడీ ముందుకు శంకర్‌హిల్స్ బాధితులు

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): సీనియర్ ఐఏస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. వట్టినాగులపల్లిలోని శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఈడీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని

మిగతా 12లో..

గుస్సాడీ గురువు కనకరాజు మృతి

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, సిఎం రేవంత్

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): గుస్సాడీ నృత్యాన్ని విస్తృత పరిచిన 94ఏళ్ల పద్మశ్రీ కనకరాజు కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. గిరిజన బిడ్డల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గుస్సాడీ నృత్యంతో కనకరాజు దేశవ్యాప్తంగా

మిగతా 12లో..

తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

- స్వచ్ఛమైన మంచి నీటినే సరఫరా చేయండి
- మిషన్ భగీరథ నిర్వహణలో లోపాలు రాకూడదు
- అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎక్కడా తాగునీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని మంత్రి సీతక్క ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. కోట్లాదిమంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయని.. అందుకే అధికారులు అంతా బాధ్యతతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని స్పష్టం చేశారు. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లాల వారీగా అధికారులతో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా గ్రామీణ

మిగతా 2లో..

సంపాదకీయం

ఆర్థిక విధానాలను ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి !

గత దశాబ్ద కాలంగా మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నాయి. ధరలు పెరగడం, పేదలు చితికి పోవడం అన్నది సమాంతరంగా సాగుతోంది. అయినా కిందిస్థాయిలో ఏం జరుగు తున్నదో తెలుసుకోలేక పోతున్నారు. కనీసం ఇప్పటికైనా ఎన్‌డిఎ పక్షాలు ఆలోచనచేయాలి. ప్రజలపై మోపుతున్నా భారాలను తగ్గించాలి. ధరల పెరుగుదలపై చర్చించాలి. మోడీ ఆర్థిక విధానాలను చర్చించాలి. లేకుంటే ఎన్‌డిఎ పక్షాలు కూడా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదు. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడుతున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితికి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఆలోచన చేయడం లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది బిజెపి పాలకులు ఆలోచన చేయాలి. ఎన్‌డిఎ భాసగ్వామ్య పక్షాలైన టిడిపి, జనసేన, ఇతర పార్టీలు కడా దీనిని విశ్లేషించాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దుకుందామన్న లక్ష్యాన్ని ప్రకటించడం లేదు. ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ కేవలం తాను అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రజలు ఆమోదించారంటూ, చెప్పు కోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. కేవలం కాంగ్రెస్ ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. ఆహారధాన్యాల ధరలు తగ్గాలి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు విశ్వాసం ఉంటే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని మొన్నటి ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు కొద్దిగా రుచి చూపారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని తొలగించలేకపోతున్నామని గమనించాలి. సంస్కరణలంటే ప్రజల జీవన ప్రమాణాలు మారాలని గుర్తుంచుకోవాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకోవడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి సవాలు ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. హర్యానాలో మళ్లీ అధికారం నిలబెట్టు కోవడం..బిజెపికి ప్రజలు వత్తాసు పలుకుతున్నారని అనుకోరాదు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడానికి కాశ్మీర్, హర్యానా ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం. తాము ప్రవచిస్తున్న సంస్కరణలు ఎక్కడ దారితప్పాయో గమనించాలి. పివి నరసింహారావు లాగా సంస్కరణలు ప్రజలకు ఎందుకు మేలు చేయలేకపోతున్నాయో పరిశీలన చేయాలి. ఇప్పటికైనా నోట్లరద్దు,జిఎస్టీ విపరిణామాలను విశ్లేషించుకోవాలి. విమర్శలను హెచ్చరికగా తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే సంస్కరణలను అమలు చేయాలి. అప్పుడే బిజెపి తన అస్తిత్వాన్ని నిలుపుకోగలదు. ఇకపోతే అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదు. పదేళ్లు కావస్తోంది. స్వయం ఉపాధి పేరుతో నిరుద్యోగులను మభ్యపెడు తున్నారు. గత పదేళ్లలో.. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక విధానాలతో వేలాది పరిశ్రమలు మూతపడడానికి కారణం అయ్యారు.బిజెపి ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష విధానాలు రోజురోజుకు ప్రమాదకరంగా మారుతున్నాయి. పెరుగుతున్న అధిక భారాలు, పన్నులు, నిరుద్యోగం, నూతన విద్యావిధానం, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, రాజ్యాంగ వ్యవస్థల్లో అనుచిత జోక్యం, రక్షణ రంగంలో ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కారణంగా కనీసం 6 కోట్ల మందికి ఉపాధి పోయిందని అంచనా. అన్ని సంస్థలను ప్రైవేటుకు అప్పగించే పనిలో మాత్రం వేగం పెంచారు. రైల్వేరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మివేసే ప్రయత్నం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, దిగుబడిలేక ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో ఉపాధి లేక వేలాదిమంది ఆకలితో అలమటించారు. ఆసుపత్రులకు డబ్బులు కట్టలేక ఆస్తులు అమ్ముకున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆనాటి పరిస్థితులను చూసి చలించిన ఎందరో వారిని దగ్గరికి తీసి, వారి ఆకలిని తీర్చి వారిని వారి గమ్యస్థలాలకు చేర్చే ప్రయత్నం చేశాయి. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గాలికొదిలేసింది. మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి విధానాలను వ్యతిరేకించకుండా అనుకూల రాజకీయాలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు, కానుకలు సమర్పిస్తూ వారిని మరింత సంపన్నవంతం చేయడం దారుణం. భారత రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం సగటున ఏడాదికి రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలు సంపన్నులకు రద్దయ్యా యన్నది గుర్తించాలి. కార్పొరేట్లు తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల బ్యాంకు రుణాల్లో కేవలం రూ. 1.61 లక్షల కోట్లు మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో వసూలు చేశారు. అంటే బ్యాంకులు రూ.2.85 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇలా బ్యాంకుల సొమ్ము కార్పొరేట్ల పాలు అవుతోంది. మోడీ ప్రభుత్వం వచ్చాక పరోక్ష పన్నులను, సెస్సులను పెంచి జనంపై భారాలు పెంచి, ప్రత్యక్ష పన్నుల్లో కార్పొరేట్లకు వివిధ రూపాల్లో రాయితీలు కల్పిస్తోంది. బడ్జెట్లో దాదాపు 8శాతం కార్పొరేట్ పన్ను రాయితీల ద్వారా వారికి లక్షల కోట్ల రూపాయల లబ్ది చేకూర్చింది. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి వాటిని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఇలా అన్ని విధాలుగా సంపన్నులకు ప్రజల సంపదను దోచిపెడుతున్న సర్కారు సామాన్య రైతులు, సాధారణ ప్రజలపట్ల మాత్రం కర్కశంగా వ్యవహరిస్తోంది. కరువు కాటకాల వలన, వరదలు, తుపాను వలన నష్టపోయి లేదా పంటకు న్యాయమైన ధర దక్కక తీవ్రంగా నష్టపోయిన కారణంగా బ్యాంకులో తీసుకున్న రుణం తిరిగి తీర్చలేని రైతుల నుండి మాత్రం ఎటువంటి మినహాయింపు లేకుండా వసూలు చేయాలని బ్యాంకులను సర్కారు ఆదేశిస్తుంది. ఈ పదేళ్లలోనే పది లక్షల కోట్ల రూపాయలకు పైగా కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఆర్థిక క్రమశిక్షణ ఏమయినట్లో మోడీ సర్కారే చెప్పాలి.

కొడంగల్ నుంచే రేవంత్ పతనం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు.

ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టుడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు తెలంగాణ పాలిట దండుపాళ్యం ముఠాలా మారారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. న్యాయవాది భూములకే సీఎం సోదరులు ఎసరు పెట్టినట్లు వార్తలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. బాధిత వ్యక్తి న్యాయం కోసం పోలీసుల వద్దకు వెళ్తే.. సీఎం సోదరులతో సెటిల్ చేసుకోమని చెబుతారా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నది పోలీసులా రేవంత్ ప్రైవేట్ సైన్యమా న్యాయవాదికే న్యాయం దక్కకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. ఓ వైపు రాష్ట్రంలో ఉన్న సోదరులకు తెలంగాణ ఆస్తులను దోచి పెడుతూ.. మరోవైపు అమెరికాలో తమ్ముడి కంపెనీతో 1000 కోట్ల ఒప్పందంతో ఏం సందేశం ఇస్తున్నట్లు..అని నిలదీశారు. రాకేష్ రెడ్డి తండ్రి సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో పని చేసినందుకు మీరు ఆ కుటుంబానికి ఇచ్చిన బహుమానం ఇదేనా.. అని కేటీఆర్ అడిగారు. తెలంగాణలో తెల్ల బంగారం తెల్లబోతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పత్తి కొనుగోళ్ల తీరుపై ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. బోనస్ దేవుడెరుగు.. మద్దతు ధరకే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. దళారుల చేతిలో పత్తి రైతులు చిత్తవుతున్నారని పేర్కొన్నారు. కొర్రీలతో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపేసిందని చెప్పారు. రైతు ఆగమవుతుంటే ప్రభుత్వం పత్తా లేదన్నారు. పత్తి కొనుగోళ్ల అంశంలో ప్రభుత్వ చొరవ లేదని వ్యాఖ్యానించారు. రైతు డిక్లరేషన్ బోగస్.. కర్షక ద్రోహి కాంగ్రెస్ అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్కిల్స్ యూనివర్సిటీకి మెగా అడుగులు

మొదటిపేజీ తరువాయి..

నిర్వాహకులు చర్చలు జరిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్

నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్‌లపై చర్చించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించ డానికి ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్‌రడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

సన్నవడ్లకు రూ.500 బోనస్

మొదటిపేజీ తరువాయి..

శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్

శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్శిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది.

పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని అన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టాలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు.పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

కమీషన్లకోసమే కాళేశ్వరం నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శుభవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్సి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. అలాగే విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం

చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాంమని వివరించారు. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం.హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని అన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టాలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు.పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఫిరాయింపులతో మాకు గుర్తింపు లేకుండా పోయింది

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు

జగిత్యాల,అక్టోబర్26(ప్రజాజ్యోతి): ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల కారణంగా తనలాంటి ఒరిజినల్ కాంగ్రెస్ లీడర్లు ఆత్మస్థైర్యాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిరాయింపుల ద్వారా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతలు స్థానికంగా రెచ్చిపోతున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను గత కొంతకాలంగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.. తన అనుచరుడు గంగారెడ్డి హత్

పద్మశ్రీ కనక రాజు మృతి కి సీపీఎం పార్టీ నివాళులు

కొమరం భీమ్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి

పద్మ శ్రీ అవార్డు గ్రహీత ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు విశేష కృషి సేవలు అందించిన తన గుస్సాడి బృందం తో ప్రపంచ వేదికలపై ఆదివాసీ సంస్కృతి విశిష్టను చాటిన పద్మశ్రీ కనక రాజు మృతి కి సీపీఎం పార్టీ సంతాపం మర్లవాయ్ గ్రామంలో కనక రాజు పార్థివ దేహానికి సీపీఎం జిల్లా నాయకులు పుల మల వేసి నివాళులు

అర్పించారు ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్.కోట.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన మరణం ఆదివాసీ సమాజానికి, సాంస్కృతిక ఉద్యమాల పరిరక్షణ కు తీరని లోటు అని భావిస్తుంది పద్మ శ్రీ గుస్సాడి కనక రాజు ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ కు విశిష్ట సేవలను అందించారని ఆసిఫాబాద్ కురం భీం జిల్లా జైనూర్ మండలం మార్ల వాయి గ్రామం లో మారు మూల గ్రామం లో పుట్టి తన ఆదివాసీ సమాజ పురాతన సంస్కృతి గుస్సాడి ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప సాంస్కృతిక పరిరక్షణ కు నిరంతరం కృషి చేసారని కొనియాడారు . వారి మరణం ఆదివాసీ సమాజానికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు తీరని లోటని అన్నారు . ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢా సానుభూతి ప్రకటిస్తూన్నామని తెలిపారు నివాళులు అర్పించిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు రాజేందర్ మలాశ్రీ .రాజు టికనంద్ తదితరులు పాల్గొన్నారు

పద్మశ్రీ కనక రాజు మృతికి టీఎంటిఆర్‌జే కెఎస్ రాష్ట్ర కమిటీ సంతాపం

బెల్లంపల్లి, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)

పద్మ శ్రీ అవార్డు గ్రహీత ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు విశేష కృషి, సేవలు అందించిన తన గుస్సాడి బృందం తో ప్రపంచ వేదికలపై ఆదివాసీ సంస్కృతి విశిష్టను చాటిన పద్మశ్రీ కనక రాజు మృతి కి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం (టి ఆర్ జే కె ఎస్) రాష్ట్ర కమిటీ సంతాపం తెలియజేస్తుంది.ఆయన మరణం ఆదివాసీ సమాజానికి, సాంస్కృతిక ఉద్యమాల పరిరక్షణ కు తీరని లోటు అని భావిస్తుంది ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల

మధుకర్ పద్మశ్రీ గుస్సాడి కనకరాజు పార్థివ దేహానికి నివాలు అర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మ శ్రీ గుస్సాడి కనక రాజు ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ కు విశిష్ట సేవలను అందించారని, ఆసిఫాబాద్ కురం భీం జిల్లా జైనూర్ మండలం మార్ల వాయి గ్రామం లో మారుమూల గ్రామం లో పుట్టి తన ఆదివాసీ సమాజ తన ఆదివాసీ సమాజ పురాతన సంస్కృతి గుస్సాడి ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప సాంస్కృతిక పరిరక్షణ కు నిరంతరం కృషి చేసారని కొనియాడారు వారి మరణం ఆదివాసీ సమాజానికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు తీరని లోటని అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢా సానుభూతి తెలియాజెసారు.

పద్మశ్రీ గ్రహీత కనకరాజు అంత్యక్రియలు

అదిలాబాద్ నిజాంబాద్ కరీంనగర్ మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థి పడాల రవీందర్ సమగ్ర శిక్ష రాష్ట్ర అధికార ప్రతినిధి నివాళులు

కొమరం భీమ్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి :

కొమురం భీం జిల్లా కేంద్రంలోని మరలవాయి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత

కి అధికారిక అంతక్రియలు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం గొప్ప గిరిజన సంస్కృతి పరి రక్షకున్ని కోల్పోయింది ఉమ్మడిఆదిలాబాద్ జిల్లాలో ఒకే ఒక్క పద్మశ్రీ గ్రహిత ఐన గిరిజన సేవకుడిని మనం కోల్పోయాము అయన ద్వారా మనం నేర్చువలసిన విషయం లక్ష్యం కి పేదరికం అడ్డు కాదు నిరంతరం పరిశ్రమ ఒక్కటే మార్గం అని అయన నిరూపించారు అంత్యక్రియలు జైనూర్ మండలం మర్ల వాయి గ్రామ ము కి హాజరై శ్రద్ధాంజలి గటించిన పడాల రవీందర్ అయన వెంట సి ఆర్ పి ఏ టి జి జిల్లా ప్రధాన కార్యదర్శులు జె . వినోద్, దేవుడాస్, శంకర్ అఖిల్ ఇంద్రు వైద్యనాథ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత దిగంబర్ మశేట్టివార్ మృతి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డి సీ సీ అధ్యక్షుడిగా సేవలు రేపు భై0సాలో అంత్యక్రియలు

అక్టోబర్ 26 /10/2024 మూధోల్ (ప్రజా జోతి)

భై0సా: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ డి సీ సీ అధ్యక్షుడిగా దిగంబర్ మశేట్టివార్ కన్నుమూశారు.కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన

హైదరాబాద్ లోని ఒక రిహాబీటేషన్ సెంటర్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భై0సా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసిన ఆయన రెండు దఫాలుగా మున్సిపల్ చైర్మన్ గా రెండు దఫాలుగా పనిచేశారు. మాజీ మంత్రి గడ్డేన్నకు అత్యంత సన్నిహితుడు అయిన దిగంబర్ మశేట్టివార్ శ్రీ సరస్వతీ శిశు మందిరాల స్థాపన,అభివృద్ధికి విశేష కృషి చేశారు. భై0సా లోని పూలే నగర్ లో కోట్లది రూపాయల విలువ చేసే తన భూమిని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు ఉచితంగా అందజేశారు. ఆయన తల్లీ సుభద్ర పేరు మీద ప్రస్తుతం ఈ స్కూల్ నడుస్తోంది. మశేట్టివార్ దిగంబర్ అంత్యక్రియలు రేపు మద్యాన్నం 3 గంటలకు భై0సా లో జరగనున్నాయి .

సనాతన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

బెల్లంపల్లి అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)

సనాతన సాఫ్ట్వేర్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి కాల్ టాక్స్ ఏరియాలో గల సనాతన కార్యాలయం వద్ద ఇండియన్ రెడ్

క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది శిబిరాన్ని ఈ సందర్భంగా సనాతన సిఎస్ఆర్ హెడ్ కీర్తన మాట్లాడుతూ సనాతన కంపెనీ ద్వారా సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నమని అందులో భాగంగానే రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడానికి విచ్చేస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ క్యాంపును ప్రారంభించారు ఈ యొక్క శిబిరంలో 40 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ క్యాంప్స్ మోటివేటర్ అభినవ సంతోష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సనాతన సాఫ్ట్వేర్ కంపెనీ డైరెక్టర్ సాయినాథ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మోటివేటర్ అభినవ సంతోష్ కుమార్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రణయ్ , రజిత, హరీష్ , సనాతన మేనేజ్మెంట్ సభ్యులు కీర్తన ప్రభుత్వ దవాఖాన వైద్యురాలు డాక్టర్ శిరీష ఫార్మసిస్ట్ రుక్మిణి ఏఎన్ఎం స్వప్న ఆశా కార్యకర్తలు సునీత శ్యామల బ్లడ్ క్యాంప్ ఆర్గనైజర్స్ నూతన్ లలిత్, రాకేష్ వినోద్ సిద్ధార్థ శ్రీకర్ సనాతన కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ ఆధ్వర్యంలోధర్నా

బెల్లంపల్లి, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి ఆర్డీవో కి మరియు ఇరిగేషన్ డి ఎస్ ఈ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది ,ఈ సందర్భంగా కోడి రమేష్

మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో అసలు ప్రభుత్వం ఉందా లేక ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేశారా. సామాన్య మానవుడు ఇల్లు కట్టుకుందామని భూమి పూజ చేసుకొని ముగ్గు పోస్తేనే రెవెన్యూ వాళ్లు మునిసిపాలిటీ వాళ్లు సింగరేణి వాళ్ళు నానా బీభత్సం చేస్తారే మరి అలాంటిది పెద్దనపల్లి శివారు హైవే రోడ్డుకు ఆనుకొని ప్రకృతి సిద్ధంగా ప్రవహించే ఒక వాగు పైన వంతెన నిర్మాణం మామూలు విషయం కాదు కట్టడం కూడా పూర్తయింది.కాసిపేట మండలం పెద్దనపల్లి శివారు పరిధిలో ఇటీవల ఒక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పెద్ద కార్యక్రమం చేపట్టారు అట్టి కార్యక్రమానికి వెళ్లే మార్గంలో ప్రకృతి సిద్ధంగా ప్రవహిస్తున్న వాగు ఉండటంతో సదరు కార్యక్రమ నిర్వాహకులు అధికారుల అనుమతి లేకుండా డబ్ల్యు ఏ ఎల్ టి ఏ చట్టం ఉల్లంఘించి కాంక్రీట్ సహాయంతో పర్మినెంట్ వంతెన నిర్మించారు. ఇట్టి విషయమై గతంలో అధికారులకు పలు ఫిర్యాదులు అందగా మంచిర్యాల ఇరిగేషన్ డి ఈ అక్రమంగా నిర్మించిన వంతెనను కూల్చివేయాలని సంబంధిత ఏఈ ఇరిగేషన్ కి ఆదేశించడమైనది. కానీ ఇప్పటివరకు అటువంటినని కూల్చివేయడం జరగలేదు. ఆర్డీవో మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఇట్టి విషయంలో చొరవ తీసుకొని డబ్ల్యు ఏ ఎల్ టి ఏ చట్టం ప్రకారం అక్రమంగా నిర్మించిన వంతెనను తొలగించాలి నిర్మాణం చేపట్టిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపించాలి లేనియెడల బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు సంబంధిత మంత్రుల ఇంటిముందు ధర్నాలు చేస్తాము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్. బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు రామ్ చందర్. ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కనకం శ్రీనివాస్. జీదుల రాములు. ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్. రెడ్డి బాలరాజు, విష్ణువర్ధన్. ధగడ్ సాయి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి నివాస గృహాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

బెల్లంపల్లి, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి పట్టణంలో గల కన్నాల రాష్ట్రీయ రహదారిపై నూతనంగా

నిర్మించిన బెల్లంపల్లి సివిల్ జడ్జి గృహాన్ని శనివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇ.వి వేణుగోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా బెల్లంపల్లి సివిల్ జడ్జి జె.ముఖేష్, మంచిర్యాల డిసిపి భాస్కర్, అసిస్టెంట్ కలెక్టర్ మోతిలాల్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ లతో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి, గుస్సాడీ నృత్యాలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన కోర్టు ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జడ్జి నివాస గృహానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ జోష్న, ఎంపీడీవో మహేందర్, బెల్లంపల్లి రూరల్, మందమర్రి, తాండూర్ సిఐలు సయ్యద్ అప్జలొద్దీన్, శశిధర్ రెడ్డి, కుమారస్వామి, ఎస్సైలు రమేష్, ప్రవీణ్, ప్రసాద్,ఆంజనేయులు, ప్రసాద్, మంచిర్యాలకు చెందిన సీనియర్ న్యాయవాదులు ఎం.రవీందర్ రావ్, కోట మల్లయ్య, బెల్లంపల్లికి చెందిన సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్, ఎం శ్రీనివాస్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్, న్యాయవాదులు అంకం శివ కుమార్, చేను రవికుమార్, ఎల్. రాము, సింగతి రాజేష్, జుబేర్, మాదారి రాకేష్, సంతోష్, రాజేష్, రాజు, అనిల్, సంతోష్, ఎం .సంగీత, టి. ఉమారాణి లతోపాటు కోర్టు సిబ్బంది, అటవీ, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం విజయవంతం

- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్
- ఉత్సాహంగా పాల్గొని వీక్షించి న 75 పాఠశాలల విద్యార్థులు
- ఆయుధాలు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ల పని తీరుపై అవగాహన
- సైబర్ క్రైమ్,షీ టీం, యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ ల పై చైతన్యపరిచిన అధికారులు
- ప్రజలు పోలీసులను ఒక మం చి మిత్రులుగా భావించాలి
- అమరవీరుల త్యాగాలను పోలీసులకు తెలియజేయాలి
- పోలీసు చేసే కఠినతర విధుల ను ప్రజలకు అవగాహన

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి)

పోలీసు అమరవీరుల సంస్మర ణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల లో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్ సమావేశ మందిరం నందు జిల్లా వ్యాప్తం గా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆన్లైన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసుల విధులు, పోలీసుల ద్వారా వినియోగించబడు తున్న వివిధ రకాలైన ఆయుధా లు, వాటి మందు గుండు సామాగ్రి, ఆయుధాల పనితీరు, వాటి తయారీ, ఆయుధాలను తయారుచేసిన సంస్థ దేశాల పేర్లను విద్యార్థులకు వివరిం చారు. సాయుధ దళంలో పని చేసే బాంబుస్క్ వాడు బృందం విఐపిల సందర్శన సమయం లో, రోడ్డుకు ఇరువైపులా ప్ర యాణించే దారి, కల్వర్టులు, హెలికాప్టర్ నిలుపు ప్రదేశాలు, బాంబులు తనిఖీ చేయడం, వినియోగించే పరికరాలు డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్, నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్, ఓకే డిటెక్టర్ లాంటి వాటి పని విధానాలను వివరించారు. డాగ్ స్క్వాడ్ బృందం చే వివిధ రకాలైన జాతుల జాగిలాలు, వాటి పనితనం, చేసే విధులు అనగా మాదకద్రవ్యాలను కనుగొనడంలో బాంబులను, మందు గుండు సామాగ్రి జల్లటం స్టిక్స్ లాంటి వాటిని కనుగొనడంలో, కీలకంగా నేర స్థలం నందు నేరస్తులను వాసన పసిగట్టి కనుగొనే విధానాన్ని, పోలీసు జాగిలాల నైపుణ్యత ను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రస్తు తం సైబర్ నేరగాళ్లు వినియోగి స్తున్న వివిధ రకాలైన పద్ధతు లను తెలియజేసి తల్లిదండ్రుల కు బంధువులకు విద్యార్థులు అవగాహన కల్పించాలని సూ చించారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి సమాచారం అందించి సహాయాన్ని పొంద వచ్చును సూచించారు. షీ టీం చేయి విధులు మహిళలకు ఆడపిల్లలకు అత్యవసర సమ యంలో ఆదిలాబాద్ జిల్లాలో రెండు సీట్లు నిరంతరం విధుల ను నిర్వర్తిస్తుంటాయని తెలిపా రు. ప్రతి కళాశాల, పాఠశాలల నందు యాంటీ ర్యాగింగ్ కమి టీలు, యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని విద్యార్థులు మాదకద్రవ్యాలను వినియోగిం చకుండా వాటి వల్ల

జరుగు అనర్థాలు భవిష్యత్తును నాశనం చేసుకునే అంశాలపై విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్ పై కళాశాలల యాజ మాన్యాల పర్యవేక్షణ తప్ప కుండా ఉండాలని సూచించా రు. జిల్లాలో నూతనంగా ఏర్పా టు చేయబడిన డిడిఆర్ఎఫ్ బృందం చేయు విధులు, అత్య వసర సమయాలలో డిడిఆర్ ఎస్ బృందం ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తుందో వివ రాలపై తెలియజేశారు. అత్యవ సర సమయంలో ధన, ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా త్వరితగతిన స్పందించి జిల్లా లలో ప్రత్యేకంగా ఏర్పాటు చే యడం జరిగిందని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా పోలీసుల ను మిత్రులుగా భావించి వ్యవ హరించాలని సూచించారు. పోలీసులు అమరవీరుల సంస్మ రణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు ప్రజాహిత కార్యక్రమాలలో భారీ ఎత్తున పాల్గొని అమరవీరులను స్మరించుకుంటూ విజయవం తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, డీఎస్పీ లు బి సురేందర్ రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి హసీబుల్లా, సీఐ డీసీఆర్బి బి ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, కార్తీక్, కమ్యూనికేషన్ ఎస్ఐ బి గణే ష్, పోలీసు అసోసియేషన్ అ ధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వ ర్లు, రిజర్వ్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజుకు ఘన నివాళులు

కొమరం భీమ్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి

పద్మ శ్రీ అవార్డు గ్రహీత ఆదివాసీ సంస్కృతిని కాపాడేందుకు విశేష కృషి, సేవలు అందించిన తన గుస్సాడి బృందం తో ప్రపంచ వేదికలపై ఆదివాసీ సంస్కృతినీ విశిష్ట చాటిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కనక.రాజు ఆయన మరణం ఆదివాసీ సమాజానికి, సాంస్కృతిక ఉద్యమాల పరిరక్షణ కు తీరని లోటు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్యర్యంలో ఆయన చిత్ర పటానికి పుల మల వేసి నివాళులు అర్పించారు సందర్భంగా మాట్లాడుతూ పద్మ శ్రీ గుస్సాడి కనక రాజు ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ కు విశిష్ట సేవలను అందించారని, ఆసిఫాబాద్ కురం భీం జిల్లా జైనూర్ మండలం మార్ల వాయి గ్రామం లో మారుమూల గ్రామం లో పుట్టి తన ఆదివాసీ సమాజ తన ఆదివాసీ సమాజ పురాతన సంస్కృతి గుస్సాడి ని ప్రపంచానికి

పరిచయం చేసిన గొప్ప సాంస్కృతిక పరిరక్షణ కు నిరంతరం కృషి చేసారని కొనియాడారు వారి మరణం ఆదివాసీ సమాజానికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు తీరని లోటని అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢా సానుభూతి నివాళులు ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు. కోరింగ మలశ్రీ జిల్లా ఉపాధ్యక్షులు .శ్రీనివాస్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం. టికనంద్ జిల్లా ఉపాధ్యక్షులు.నిఖిల్. కేవిపిఎస్.జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్. టీఏజీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి నైతం.రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్ రాకను జయప్రదం చేసుకుందాం

బీసీ ఏ కులాల హక్కుల సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి

అక్టోబర్ 26 /10/2024 మూధోల్(ప్రజాజోతి)

బీసీలకిచ్చిన మాటకోసంరాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం అవగాహనా సదస్సులు ఏర్పాటు లో భాగంగా ఈ నెల 28 నా ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బిసిల సమస్యలను, తెలుసుకోవడానికి, వస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ కు తమ తమ కులాల సమస్యల ను వివరించాలి అని దింతో పాటు ,బీసీ కుల గణన చెయ్యాలి అని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సును జయప్రదం చేయగలరని బిసి ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకేట పోశెట్టి కోరారు.

బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

గజానంద్ నాయక్

నార్నూర్ అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)

మన పరిసర ప్రాంతంలో ఉండే బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేయాలనీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, బంజారా సమాజ సీనియర్ నాయకులు బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. నార్నూర్ మండల కేంద్రంలోని సేవాలాల్ భవన్ లో జరిగిన అఖిల భారతీయ బంజారా సేవ సంఘం టౌన్ కమిటీ ఎన్నికలో పాల్గొన్నారు. నూతన టౌన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన

కమిటీ సభ్యులు బంజారా సేవ సంఘన్ని బలోపేతం చేసి బంజారా జాతిపిత స్వర్గీయ జాలం సింగ్ ఆశయ సాధనకు కృషి చేయడంతో పాటు సమాజంలో నెలకోన్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, %ూాజూ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే,కమిటీ ఎన్నికల ఇంచార్జ్ బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డి నాయక్,పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్,మాజీ ఉప సర్పంచ్ మహేందర్ చౌహన్,%ుణూ% చైర్మన్ దిగంబర్ ఆడే, వసంత్ ఆడే, ఎన్నికల ఇంచార్జులు రాథోడ్ ప్రవీణ్ రాథోడ్ దినేష్ యశ్వంత్ రావ్, ప్రకాష్, సమాజ పెద్దలు రాథోడ్ దత్తారామ్, ఫాకిరా నాయక్, భీక్కు చౌహన్,బాలాజీ జాదవ్,దిలీప్ రాథోడ్, మోతిలాల్,శ్రవణ్,విలాస్, శివాజీ,ప్రేమ్ సింగ్,అవినాష్, ప్రదీప్, మాజీ సర్పంచ్ దేవిదాస్ మరియు సమాజ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

గోవింద మాల విరమణకు బయలుదేరిన రావుల శ్రీనివాస్

అక్టోబర్ 26 /10/2024 మూధోల్ (ప్రజాజోతి)

శ్రీవెంకటేశ్వర స్వామి గోవింద మాల దీక్షహా21 రోజు ప్రత్యేకమైన దీప దుప నైవేద్యాలతో నియమహనిష్ట లతో భక్తిశ్రద్ధలతోహసాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి 21

రోజు ఇరుముడి కట్టుకొని ఈ గోవింద మాల దీక్ష మాల ధరించిన రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ అష్ట నుండి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి ఇరుముడి తీసుకొని అలిపిరి నుండి ఇరుముడి నెత్తుకొని కాలినడకన బయలుదేరి శ్రీవారిని దర్శనం చేసుకుంటారు .తర్వాత మాల విరమణ కోనేరు దగ్గర మాల విరమణహచేసుకుంటారని ఆ తర్వాత శ్రీ వెంకటేశ్వర స్వామికి తలనీలలో సమర్పిస్తా మనీ, ఇంటికొచ్చిన తర్వాత 11 మంది జంటలకు భోజనం ఏర్పాటు చేసి సాక్షాత్తు ఆ జంటలను శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి లక్ష్మి రూపంలో వచ్చి భోజనం చేసి వెళ్లారని భావిస్తారు. ఆ తర్వాత గోవింద మాల పూజ దీక్ష పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.

భారీ వర్షాలకు ధ్వంసం అయిన కల్వర్టు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 26:
అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పుట్టాన్ దొడ్డి నుండి ఎర్రవల్లికి వెళ్లే దారిలో ఉన్న శేషురెడ్డి వాగు కల్వర్టు గత నెల రోజులక్రితం భారీ వర్షాలకు

ధ్వంసమైన కల్వర్టు మరమత్తుల పనుల కొరకు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే,చతిస్గడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ సంప్రదించగా,ధ్వంసమైన కల్వర్టు పనుల కొరకు గద్వాల జిల్లా కలెక్టర్ కల్వర్ట్ రిపేరు పనుల గురించి కలెక్టర్ కి మాజీ ఎమ్మెల్యే వివరించగా వెంటనే స్పందించి సీసీ రోడ్డుకు ఐదు లక్షల రూపాయల కలెక్టర్ నిధుల నుండి విడుదల చేయించడంతో భూమి పూజ చేసి,పనులు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ ప్రారంభించాడు.ఇట్టి కార్యక్రమంలో అల్లబకాష్, గొల్లకృష్ణ,వడ్డేఈదన్న, మహేష్,శ్రీరాములు, రవింద్రబాబు,మాబు, నర్సింహా గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలో రాజకీయ జోక్యం తగదు

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలం మంజూరు చేయాలి బీఎస్పీ గద్వాల ఇన్చార్జి బండారీ రాజ్

గద్వాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇట్టి స్థలాలు ఇవ్వాలని ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎస్.రాజ్ డిమాండ్ చేశారు. సుమారు రెండు లక్షల 50 వేల జనాభా ఉన్న నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఎలా సరిపోతాయని

ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇంటి స్థలం లేక,పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు,అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు రాజకీయాలకు అతీతంగా వేయాలని,అలాకాకుండా కమిటీల ఎంపికకు సంబంధించి ఆయా గ్రామాలు మున్సిపాలిటీల వారిగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు సూచించిన తన అనుయాయుల పేర్లను సిఫారసులు చేస్తున్నారని అది సరైనది కాదన్నారు,ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లకల్ మండల అధ్యక్షుడు ఉల్లిగడ్డలు గోవిందు,ప్రధాన కార్యదర్శి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఐసిడిసి అధికారులు

గద్వాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 26:
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రమంలోని ఈసీసీ డే సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిసి అధికారులు డిడబ్ల్యూఓ

సుధారాణి,సిడిపిఓ నాగరాణి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం హాజరుపట్టీక.పిల్లల బరువు.ఎత్తు నమోదు రిజిస్టర్.ఆహార పదార్థాల స్టాకు రిజిస్టర్, వ్యాక్సినేషన్ రిజిస్టర్‌లను పరిశీలించారు.నమోదు చేసిన ప్రకారం చిన్నారుల బరువు,ఎత్తులను స్వయంగా సమీక్షించారు. గర్భిణులు,బాలింతలకు అందిస్తున్న టీహెచ్ఆర్ సక్రమంగా అందుతున్నాయా లేదా అని గ్రామ మహిళలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు జోరుగా ఆటపాటలతో సమాధానాలు ఇచ్చారు పిల్లల జోరుని చూసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే రోజులలో ప్రజలకు అంగన్వాడీల మీద మరింత నమ్మకం కలిగేలా చేయాలనీ అంగన్వాడి టీచర్లకు డిడబ్ల్యూఓ సుధారాణి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల,లక్ష్మి, ఆయా అనంతమ్మ, గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సదానందం గౌడ్ కు ఘన సన్మానం

కల్వకుర్తి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):
గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కల్వకుర్తి జూనియర్ కళాశాల లెక్చరర్, తెలంగాణ జేఏసీ కన్వీనర్ అయిల్ సదానందం గౌడ్ ను బిజెపి నాయకులు సన్మానించారు. శనివారం నాడు బిజెపి నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరేడ్ల శేఖర్ రెడ్డి సదానందం గౌడ్ ను శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. గెస్ట్ లెక్చరర్ ల సమస్యల పట్ల సదానందం ధైర్యంగా పోరాటం చేయాలని తాము తప్పకుండా వెన్నంటి మద్దతిస్తామని బిజెపి నాయకులపేర్కొన్నారు. కార్యక్రమంలోబిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అధిక లాభాలను కలిగించే పంటలపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శనివారం గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (గంజి)లో ఏర్పాటు చేసిన

గద్వాల రైతు సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా వారు పూజ కార్యక్రమం నిర్వహించి,ఆ తరువాత కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఉద్యానవనశాఖ,వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.ఈ స్టాల్స్‌లో విత్తనాలు,వ్యవసాయ, ఉద్యానవన పరికరాలు,డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులు,ఎరువులు, పురుగుమందులు,వినూత్న పరికరాలు వంటి వ్యవసాయ, ఉద్యానవనానికి సంబంధించిన పలు వస్తువులు ప్రదర్శించబడ్డాయి.
ప్రతీ స్టాల్‌ను పరిశీలించి అందులో ప్రదర్శించిన సాంకేతికత,ఆధునిక పద్ధతులపై వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మన జిల్లాలో ప్రజలు సుమారు 80 శాతం మంది జీవనాధారం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని అన్నారు.ఈ నేపథ్యంలో రైతులకు ఆధునిక పద్ధతుల మీద అవగాహన కల్పించేందుకు,పల్లె సృజన,గద్వాల ఎమ్మెల్యేతో కలిసి ఈ రైతు సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సదస్సులో మొత్తం 40 స్టాల్స్ ఏర్పాటు చేయగా,ఇందులో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు,డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులు,ఆర్గానిక్ ఎరువులు,నానో టెక్నాలజీ ఆధారిత యూరియా,పెస్టిసైడ్స్ వంటి అంశాలను ప్రదర్శించారు. మన జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో ప్రధానంగా వరి,పత్తి పంటలు సాగు అవుతున్నాయని అన్నారు. హార్టికల్చర్,అగ్రికల్చర్ ఇతర డిపార్ట్‌మెంట్ల ద్వారా రైతులకు అధిక లాభాలను కలిగించే పంటల గురించి అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఒక ఎకరా వరి పంట సాగు చేయడానికి సుమారు 12 లక్షల లీటర్ల నీరు అవసరం కాగా,కందిపప్పు, హార్టికల్చర్ వంటి ఇతర డ్రై పంటలకు కేవలం 5-6 లక్షల లీటర్ల నీరుతోనే పంటను సాగు చేయవచని అన్నారు.ఇది నీటి వనరులను సంరక్షించడంలో మాత్రమే కాకుండా,రైతులకు ఖర్చు తగ్గించడంలో కూడా సహాయపడుతుందని అన్నారు. తక్కువ నీటితో మంచి దిగుబడులు అందించే పంటలు కందిపప్పు,పామ్ ఆయిల్,డ్రాగన్ ఫ్రూట్,బత్తాయి మొదలైనవి తీసుకోవాలని పేర్కొన్నారు.ఇటువంటి పంటలు వేసుకోవడానికి అవసరమైన సాంకేతిక సహాయం కోసం పరికరాలు,టెక్నాలజీ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ పనిని సులభంగా నిర్వహించేందుకు చిన్న చిన్న యంత్రాలు,డ్రోన్ వంటి పరికరాలు

అందుబాటులో ఉన్నాయనీ తెలిపారు.పది మంది చేసే పనిని ఇద్దరు చేయగలిగేలా వినూత్న పరికరాలు ఈ స్టాల్స్‌లో ఉన్నాయని అన్నారు.దీనివల్ల కూలీల అవశ్యకత తగ్గి,పంటలపై వ్యయాన్ని తగ్గించవచ్చని అన్నారు.నానో టెక్నాలజీ ద్వారా తయారైన ఫర్టిలైజర్స్ వాడడం ద్వారా అధిక దిగుబడులు,ఖర్చులు తగ్గుతాయని అన్నారు.ప్రతి స్టాల్ మన రైతులకు అవసరమైన సూచనలతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతులు ప్రతి ఒక్క స్టాల్‌ను డీటెయిల్ గా పరిశీలించి,తాము ఉపయోగించవలసిన పరికరాలు ఎంపిక చేసుకోవచ్చనీ అన్నారు. ఈలాంటి సదస్సులను వార్షికంగా ఏర్పాటు చేసి ప్రజలకు మరింత తెలియజేసెల ప్రోత్సహిస్తున్నామని అన్నారు.మహిళ సహకార సంఘాల ద్వారా బిస్కెట్ మేకింగ్ యూనిట్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సదస్సు ద్వారా రైతులు తమను తాము మెరుగు పర్చుకోవచ్చని, పంటల పెరుగుదల,ఖర్చు తగ్గింపు, వీటిలో అధిక లాభాలు సాధించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఉపయోగ పడుతుందని అన్నారు.అందరూ దీన్ని సద్వినియోగం చేసుకుని మరింత మందికి ప్రోత్సాహకంగా ఉండాలని కలెక్టర్ అన్నారు.గద్వాల శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,రైతు అవగాహన సదస్సును ప్రతి ఏడాది అక్టోబర్-నవంబర్ నెలల్లో నిర్వహిస్తామని తెలిపారు.పాత పద్ధతులను విడిచి కొత్త,ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు.ఈ సదస్సు ద్వారా పల్లె సృజనతో కొత్త, వినూత్న పరికరాలు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తల మార్గదర్శకతతో రైతులకు పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్.డి.ఓ రామ్ చందర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటా సీఎం రేవంత్ రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్26:
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ సతీష్ చిత్రపటానికి

పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన సతీష్ తల్లిదండ్రులు,భార్యా పిల్లలతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా మద్దూర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సతీష్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే.శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా మద్దూరుకు చేరుకొని సతీష్ స్వగృహంలో నిర్వహించిన దశ దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు.సతీష్ కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ భార్య సంగీత తన ఇద్దరు కుమారులు వీరేష్,ఆదిత్య ల ఉన్నత చదువులకు సాయం చేయాలని సీఎం ను కోరగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారు.జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీలలో ప్రతిభ చాటిన సతీష్ తమ్ముడు మణికంఠ తనకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశం ఇప్పించాలని రెజూమ్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేయగా పరిశీలించాలని కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని సీఎం ఆదేశించారు.అలాగే సతీష్ సోదరి వీరమణి బిడిఎస్ పూర్తి చేసిన తన కొడుకుకు ఉద్యోగ అవకాశం కల్పించాలని సీఎం కు విన్నవించారు. సతీష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ట్రైనీ కలెక్టర్ గరిమానరుల,జోగులాంబ గద్వాల జోన్ -7 డి ఐ జి ఎల్.ఎస్. చౌహాన్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్,జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,మద్దూరు మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

నీటి వనరుల పునరుద్ధరణ,పరిరక్షణకై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

జల శక్తి అభియాన్ కేంద్ర గ్రామీణ సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల

గద్వాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
నీటి వనరుల పునరుద్ధరణ,పరిరక్షణకై అన్ని ప్రభుత్వ శాఖలు

సమన్వయంతో పని చేయాలని జల శక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల అన్నారు.శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జలశక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్-2024 నారిశక్తి సే జలశక్తి అనే ఇతివృత్తంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనశక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రెటరీ అమిత్ శుక్ల మాట్లాడుతూ,నీటి సంరక్షణ మరియు నిర్వహణలో మహిళలు కీలక భూమిక నిర్వహించాలని,నీటి సంరక్షణ,ప్రాముఖ్యత,భూగర్భ జలాలు,నాణ్యమైన నీటి సరఫరా,స్వచ్ఛమైన నీటి వనరుల ప్రాముఖ్యతను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖలన్ని సమన్వయంతో పని చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో చేపట్టిన వాటర్ బాడీస్ పనులు అన్నింటిని జియో టాకింగ్ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్,డి ఆర్ డి ఓ శాఖలు జిల్లాలో చేపట్టిన పనులపై పిపిటి ప్రజెంటేషన్ నిర్వహించారు.అంతకు ముందు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన మొక్కలు నాటారు.వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో జల శక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్ మధుసూదన్,డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు,జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్ రెడ్డి,భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ మోహన్,జడ్పీ సీఈఓ కాంతమ్మ,డిపిఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మేలు చేయండి అందరిని ప్రేమించండి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 26: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో. శ్రీ సరస్వతి

ఇంటర్నేషనల్ పాఠశాల నందు నిర్వహించిన కమ్యూనిటీ హెల్పర్స్ అంటే సమాజానికి సేవ చేసేవారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఆకలి గొప్పదా ఆలోచన గొప్పదా అంటే ఆకలి అవసరాన్ని చూపిస్తుంది. ఆలోచన బ్రతకడం నేర్పిస్తుంది అని. గెలుపు వెనక పరిగెత్తడం మాని ప్రయత్నం వెనక పరిగెత్తు అప్పుడు గెలుపు నీ వెనక పరిగెడుతూ వస్తుంది అంటూ విద్యార్థులకు వినసొంపైన మాటలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పారు.చిన్నారులు చూడ చక్కని డ్రస్సులతో డాక్టర్స్.లాయర్స్,పోలీస్ టీచర్స్,డ్రైవర్స్ మరియు రైతుల వేషధారణతో నిర్వహించే ఈ సమాజ సేవ చేసే అవకాశం కల్పించడం ఇప్పటినుండే విద్యార్థులకు గురువులు మరియు తల్లిదండ్రులు తెలియపరచాలని అని చిన్నప్పటినుండే జీవితంలో ఎదిగే అవకాశాన్నిసృష్టించుకోగలగాలి అని అన్నారు. ఇలాంటిది ఈనిజ జీవితంలో ఉదయం వేకువ జామునుండి రాత్రి జాము వరకు మనం చేయబోయే పనులన్నింటిలో ప్రతి వ్యక్తి అవసరమే ప్రతి పనిముట్టు అవసరమే కాబట్టి ఎవరికి ఇచ్చే గౌరవం వారికి ఇవ్వాలి అని తెలియపరచడమే ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం అంటూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి మరియు అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలి

అడ్డాకుల, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ అడ్డాకుల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంద నరేష్, ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్రంలోని విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విద్యా రంగ సమస్యలను పట్టించుకోవడం లేదో అర్థం కావటం లేదని, చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఇంచార్జ్ తహసిల్దార్ దారం శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు ప్రేమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వ్రతాలకు స్వాతి నక్షత్రం శుభప్రదం

* ఆరుట్ల శేషాచార్యులు

స్టేషన్ ఘన్‌పూర్ ప్రతినిధి, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి): నవంబరు 01 శుక్రవారం అమావాస్య రోజున దీపావళి పండుగ కేదారీశ్వర స్వామి వ్రతం జరుపుకోవడం శాస్త్ర సమ్మతమని ఆరుట్ల శేషాచార్యులు అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని పాములూరు గ్రా మంలో శేషాచార్యులు మాట్లాడుతూ 01న దీపావళి పండుగ ఉదయం గం. 09-31 ని.ల నుండి అమావాస్య సాయంత్రం గం. 04-59 ని.ల వరకు స్వాతి నక్షత్రం, రాత్రి- తెల్లవారుజాము గం. 03:00 ల వరకు ఉంటుందని తెలిపారు. నూతన వ్రతాలు, పాత నోములు పంచుకునేవారు నోముకోవడం శుభప్రధమని సూచించారు.

వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచినా ఎం జె పి ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు

ఐనవోలు అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి): అక్టోబర్ 23నుండి 25వ తేదీ వరకు జనగామ జిల్లా లోని స్టేషన్ ఘనపూర్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మ జ్యోతి బాపులే అండర్ 17 ఇయర్స్ కబడ్డీ, ఖో -ఖో, వాలీబాల్,టెన్నికైట్ , అథ్లెటిక్స్ క్రీడలు జరిగాయి. ఈ పోటీలలో 18 స్కూళ్లకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొన్నారు. మహాత్మ జ్యోతి బాపూలె ఐనవోలు బాలుర కబడ్డీ జట్టు ఫైనల్స్ లో పెద్ద వంగర జట్టు తో తలబడి 24-23 తేడా తో ద్వితీయ స్థానం దక్కించుకుంది. సాంస్కృతిక కార్యక్రమం లో (పాటల పోటీలో)బన్నీ తొమ్మిదో తరగతి విద్యార్థి కూడా ద్వితీయ స్థానం దక్కించుకున్నాడు. కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పి సిద్దు. తొమ్మిదో తరగతి, బి. తులసి రామ్ పదవ తరగతి ఖో -ఖో పోటీలో ఎం. రూత్విక్ పదవ తరగతి, వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వీరిని ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత మరియు ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని అభినందించారు...

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

రాయపర్తి మండలం అక్టోబర్ 26 ప్రజా జ్యోతి. రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుల కొమురుమాళ్ళు కుమారుడు మురళి (పండు) శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మండల పార్టీ నాయకులుపూస మధు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి మండల రైతులకు పోలీసులు విజ్ఞప్తి

రాయపర్తి మండలం అక్టోబర్ 26 ప్రజా జ్యోతి. రాయపర్తి మండల ప్రజలకు ఎస్.ఐ శ్రవణ్ కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు.రాయపర్తి మండల రైతులు వారి యొక్క పంటను ఆరబోయడానికి బీటీ రోడ్ల పైన అర పోస్తున్నారు దాని వలన వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కావున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోగలరు. తర్వాత రైతులు ఆరబోసినటువంటి ధాన్యం దొంగతనాలు జరుగుతున్నాయి.అందువలన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ చేరేవరకు దొంగతనం జరగకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కావున రైతులు ఇవి గమనించగలరని రాయపర్తి పోలీస్ వారు విజ్ఞప్తి.

కాళేశ్వరంలో హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు

కాళేశ్వరం అక్టోబర్26(ప్రజాజ్యోతి) పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జ్ బి వి వేణుగోపాల్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గోపురం వద్ద నుండి ఆలయ పూజారులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం పార్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేశారు. అనంతరం ఆలయ సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించగా ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సీఐ రామచంద్ర రావు, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, కాళేశ్వరం ఎస్సై చక్రపాని డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ తో పాటు పలుకోర్టుల జడ్జీలు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మైత్రి అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలి

* పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు మరింత విస్తరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.డివిజన్ కేంద్రంలోని మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైత్రి భవన నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి నుండి రూ. 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భవన నిర్మాణానికి ఇంకా కావాల్సిన నిధులు కేటాయిస్తామన్నారు.మైత్రి ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడల శ్రీనివాస్,వ్యవస్థాపక అధ్యక్షుడు జీనుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లి కృపాల్,కోశాధికారి వి.సురేష్,గౌరవ సలహాదారులు తీగల కృష్ణారెడ్డి,కుర శ్రీనివాస్,కె. సంపత్ రెడ్డి, వ్యవస్థాపక సభ్యులు సోమ రాజశేఖర్,గజ్జల ఉపేంద్ర చారి, దొంగరి శంకర్, కృపాకర్ రాజు, కేశెట్టి ప్రవీణ్, దేవేందర్, తుమ్మల మల్లేశం, జనార్దన్, అక్కిర శంకర్, శివకుమార్,యాదవ రెడ్డి, పులిగుజ్జ రవి, కాంగ్రెస్ నాయకులు హమ్యా నాయక్, విజయపాల్ రెడ్డి, వెంకటనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ను ఆయాను నియమించాలి

బచ్చన్నపేట అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఉన్నటువంటి మూడు అంగన్వాడి కేంద్రాల్లో ఫస్ట్ కేంద్రంలో టీచర్ లేక మూడవ కేంద్రంలో ఆయా లేక పిల్లలు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడేం రాములు అన్నారు.శనివారం లింగంపల్లి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలను స్కూలును సిపిఎం బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తాడేం రాములు మాట్లాడుతూ. ప్రైవేట్ స్కూల్లో ఉన్నటువంటి ఆట వస్తువులను చూసి ప్రైవేటుకు అలవాటు పడుతున్నటువంటి పిల్లలు ప్రభుత్వ స్కూల్లోకి రావాలంటేనే ఎబెట్టుగా ఉంటుందని ప్రభుత్వ స్కూల్లో కూడా పిల్లలకు ఆట వస్తువుల సౌకర్యం కల్పించాలని అప్పుడే పిల్లలు ప్రభుత్వ స్కూళ్లకు అలవాటు పడతారని అన్నారు. ఈ ఇబ్బందిని గమనించి విద్యాశాఖ అధికారులు అంగన్వాడి టీచర్ను ఆయాను వెంటనే నియమించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటమ్మ. శాఖా కార్యదర్శి బడంగల్ బలరాములు. సభ్యులు అమ్మరాజు లక్ష్మి. ముచ్చనపల్లి కుమార్. జంగా పోశయ్య. తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనే టీయుడబ్ల్యూజే లక్ష్యం

జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దస్తగిరి, రాసమల్ల రాజు

రఘునాథపల్లి, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ముందుండి పోరాడుతుందని జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టీయుడబ్ల్యూజే (ఐజేయు) జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ దస్తగిరి, జిల్లా కమిటీ సభ్యులు రాసమల్ల రాజు అన్నారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టులకు సంక్షేమ, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తులను చేసుకునే ప్రక్రియను లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాలు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కృషితోనే సాధ్యమైనట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సానుకూలతగా ఉందని, ఈమేరకు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఆసమ్మేళనంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు కేటాయించడానికి, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని చెప్పారు. సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల, పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో రఘునాథపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శి కందుల అనిల్ కుమార్, కోశాధికారి కొన్నే సతీష్, సీనియర్ జర్నలిస్టులు పుల్ల రవి, బంద రవీందర్, మోదుగు శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి శివరాం, రాసమల్ల మల్లేష్, బొల్లం రంజిత్, చెరుకు జగన్ తదితరులు పాల్గొన్నారు.

నరకాసుర వధను విజయవంతం చేయండి

*ఉత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ సిటీ, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి): అక్టోబర్ 30న ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసుర వధ ఉత్సవాలను వీక్షించడానికి అధిక సంఖ్యలో ప్రజలు రావాలని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పిలుపునిచ్చారు. శనివారం నరకాసుర వద ఉత్సవ కమిటీ కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో మంత్రి నివాసంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి చేతుల మీదుగా నరకాసుర వధ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రాచీన పురాణాలలో జరిగిన సంఘటనను నేటి తరాలకు తెలియజేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామలరావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ దూడ కొమురెల్లి, మిర్యాల ఆదిత్య, కుండే రాజు, తొటం నరసింహ, తదితరులు వున్నారు.

దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

కాళేశ్వరం అక్టోబర్26(ప్రజాజ్యోతి) మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాధురి శ్రీనివాస్ దశదినకర్మలో మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు. మృతుని ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు. మండల నాయకులు ఆన్కారి ప్రకాష్, మల్లారెడ్డి, గోపి తో పాటు పలువురు పాల్గొన్నారు.

తొర్రూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి మండలం అక్టోబర్ 26 ప్రజా జ్యోతి తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన హనుమండ్ల తిరుపతిరెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి ,బొకేతో సత్కరించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, రాయపర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మునిత,నల్ల తీగల రవికుమార్, తో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలని చేరదీసిన సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి

టేకుమట్లఅక్టోబర్26 ప్రజాజ్యోతిన్యూస్ జయశంకర్ భూపాలపల్లిజిల్లా, టేకుమట్లమండలం, గిద్దముత్తారం గ్రామంలోనిబస్సు షెల్టర్ లోగతపది రోజులనుండిఒకవృద్ధ మహిళఉంటుందనిఆ గ్రామానికిచెందినబైరి కుమార్,హరీష్ గౌడ్ అనేఇద్దరుమహిళా హెల్ప్ లైన్181కిఫోన్ చేయడంజరిగిందని.ఈ విషయం తెలిసిన వెంటనేసంఘటనా స్థలానికివేళ్లిఎంక్వైరీ చేయగావృద్ధ మహిళ మతిస్థిమితం కోల్పోయిఉందని గమనించిన భూపాలపల్లిజిల్లాసఖి సెంటర్ కివృద్ధ మహిళనితీసుకువచ్చి బోజనంపెట్టి,తన ఇంటికిపంపించడం కోసంవివరాలు సేకరిస్తూఎంక్వైరి చేస్తున్నామనిసెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి తెలిపారు.మానవసేవే మాదవసేవగా ముందుకువచ్చివృద్ధ మహిళకుసహాయం చేయడంకోసం మహిళాహెల్ప్ లైన్ కి కాల్చేసిమాకుసమాచారం అందించినగిద్దముత్తారంగ్రామానికిచెందిన వ్యక్తులుబైరికుమార్,హరీష్ లనుఅభినందిస్తూకృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లాలోబాధితమహిళలుతమసమస్యలపరిష్కారానికిసఖిసెంటర్ నుఆశ్రయించాలని, వారురాలేనిపక్షంలో మాసఖినెంబర్ నెంబర్8500009433 కిఫోన్ చేస్తేమాసిబ్బందిదివచ్చి మీమ్మల్ని సఖిసెంటర్ కి తీసుకువస్తారని,మీ చుట్టుపక్కలఎవరైనా బాధిత మహిళలు, వృద్ధులుఉన్నచోవారికి సంబంధించినసమాచారాన్ని181టోల్ ఫ్రీ నెంబర్ కిగాని,లేదా మాసఖిసెంటర్ నెంబర్ 8500009433 కిగాని ఫోన్ చేసిసమాచారం ఇవ్వవలసిందిగాకోరుచున్నామని,సమాచారంఇచ్చినవ్యక్తులపేర్లనురహస్యంగాఉంచుతామనితెలిపారు.ఈ రెస్క్యూ లోమల్టీ పర్పస్ సుమలత, డ్రైవర్ కుమార్ పాల్గొన్నారు.ఇలాగేసమాజంలోని ప్రతిఒక్కరుకూడమన కళ్ళముందుజరిగే సమస్యలకిమన వంతుసహాయం చేయవలసిందిగా ప్రజలనుకోరారు.

డంపింగ్ యార్డ్‌కు స్థలం ఉందాట!

- కానీ అక్కడికి చెత్త బండ్లు వెళ్లడానికి దారి లేదట?
- నిర్లక్ష్యంకు నిలువుటద్దం - కాలయాపనచేస్తున్న అధికారులు
- చెత్త మురిగి చెరువు నీళ్లలో కలుషితం
- ప్రస్తుత డంపింగ్ యర్డును మార్చటకు స్థలం, దారి నాలుగు నెలల క్రితం పరిశీలించారు

పర్వతగిరి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండల కేంద్రం ప్రస్తుతం (డంపింగ్ యార్డు) చెత్తను ను పోలుకమ్మ చెరువు కట్టపై నెక్కొండ పర్వతగిరి ప్రధాన రహదారి పక్కనే చెరువు నీళ్లలో కలిసే విధంగా చెత్తను వదులుతున్నారు. పక్కనే స్మశాన వాటిక దహన సంస్కారాలు నిర్వహించే గ్రామ ప్రజలు కొరివి పెట్టె ముందు అదే నీళ్లలో స్నానం చేసి కొరివి పెట్టి అనారోగ్య బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చుట్టుపక్కల మొత్తం పంట పొలాలే ఉండటంతో రైతులు ప్రతిరోజు తరచూ ఆధారిగుండానే వెళుతున్నారు. దాదాపు ఎటు 200 మీటర్ల దూరం వరకు దుర్వాసన రావడంతో రైతులు పంట పొలాలకు వెళ్లడానికి జంకుతున్నారు. అటువైపుగా వెళుతున్న సమయంలో వదిలేసిన చెత్తకు నిప్పు పెట్టి ఉంటున్నది ఆ పొగతో రోడ్డు మొత్తం కమ్మి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే అధికారులు చొరవ చూపించి డంపింగ్ యార్డ్ ను వేరొక చోటుకు మార్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని పాదాచారులు, ప్రయాణికులు, వాహనదారులు రైతులు కోరుతున్నారు.

చెత్త మురిగి చెరువు నీళ్లలో కలుషితం

ఊరు మొత్తంలో సేకరించిన తడి పొడి చెత్తను పంచాయితీ సిబ్బంది సేకరించి ఊరికి అతి దగ్గరలో ఉన్న పోలుకమ్మ చెరువు కట్ట పై స్మశాన వాటిక పక్కనే ప్రధాన రహదారి కి అనుకోని వదులుతున్నారు. పందులు కుక్కలు కోతులు ఆ చెత్తలో దొర్లడం వల్ల ఇటు రోడ్డు పైకి అటు నీళ్లలోకి వెళుతుంది. నీళ్లు తాకడంతో ఇంకా దుర్వాసన అధికమై దహన సంస్కారాలు చేయడానికి వచ్చిన ప్రజలు అక్కడ కాసేపు నిలువ లేని పరిస్థితి నెలకొంది. కొరివి పెట్టే వ్యక్తులు ఆ నీళ్లలో స్నానాలు చేసి అనారోగ్యం వారిన పడుతున్నారు.

కాలయాపన చేస్తున్న కార్యదర్శి

రేపు మాపాంటు కాలయాపన చేసున్నారు. దంపుచేసిన చెత్త కంపుకొడుతున్న పట్టించుకోకపోవడం గమనార్హం. కార్యదర్శి కాలయపనచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారంటూ గ్రామ ప్రజలు ప్రయాణికులు రైతులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు.

ప్రస్తుత డంపింగ్ యర్డును మార్చటకు స్థలం, దారి పరిశీలన

జూన్ 25,2024 మంగళవారం రోజున పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ప్రస్తుతం నిర్వహిస్తున్న పోలుకమ్మ చెరువులో డంపింగ్ యార్డ్ ను మార్చుటకు ప్రత్యేక అధికారి మండల ఎంపీడీవో మాలోత్ శంకర్ , మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, పర్వతగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు రిజర్వాయర్ కు దగ్గర్లో పర్వతాల శివాలయం గుట్ట వెనకాల ఉన్న బైరన్ కుంట స్థలాన్ని పరిశీలించారు. చెత్త చెదారంతో వర్షాకాలంలో అక్కడికి వాహనాలు వెళ్ళుటకు దారిని ఏర్పాటు చేయడానికి దాదాపు 8 వందల మీటర్ల పొడవు గల దారిని పరిశీలించి దాదాపు నాలుగు నెలలు గడిచిన ఆ దారి సక్కబడలేదు, డంపింగ్ యార్డు మార్చలేదు, వార్త కథనాలను, ప్రజల దృష్టి మళ్లించడానికే ఆ రోజు స్థలం,దారి పరిశీలించారు అని గ్రామ ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు నాలుగు నెలలుగా కాలయాపన చేస్తున్న గ్రామం పంచాయతీ అధికారులు ఇప్పటికైనా డంపింగ్ యార్డ్ ను ఒకటి రెండు రోజుల్లో చెరువు నుండి మార్చకపోతే గ్రామపంచాయతీ ఎదుట ధర్నాకు దిగవలసిన పరిస్థితులు ఏర్పడతాయి అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలముందు ధరలపట్టిక ఫ్లెక్సీలు లేనట్లేనా?

అయోమయంలో రైతన్నలు పట్టించుకోని అధికారులు

చింతపల్లి అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)
సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల ముందు ధరల పట్టికతో ఉన్న ఫ్లెక్సీలను ఏర్పాటు

చేయకపోవడంతో పత్తి రైతుల అయోమయంలో పడ్డారు.అధికారులు ప్రభుత్వం ఇస్తున్న మద్దతుధరను సద్వినియోగం చేసుకోవాలంటు పత్రిక ప్రకటనకే సరిపోతుంది కానీ రైతులకు మద్దతు ధర ఎలా వస్తుంది? తేమశాతం ఎంత ఉండాలి? అని తెలవకపోవడంతో రైతులు తలలు కట్టుకుంటున్నారు. చింతపల్లి మండలంలో మాల్ మార్కెట్ పరిధిలో ఉన్న ఆరు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలవద్దకు వివిధ ప్రదేశాల నుండి పత్తిని అమ్ముకోవడానికి తరలివస్తున్నారు. అయితే కాటన్ మిల్లుల ముందు ఎలాంటి ధరల పట్టికకు సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇక్కడ రేటెంత?పత్తి తేమశాతం ఎంత ఉండాలని మాకు అధికారులు ఎలాంటి అవగాహన కల్పిస్తలేరంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసే కేంద్రాల వద్ద మద్దత్తు ధర పట్టిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలనీ రైతులు కోరుతున్నారు.

రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా పదవి భాధ్యతలు స్వీకరించిన చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా చెవిటి వెంకన్న యాదవ్ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ రెడ్డి సమక్షంలో

శనివారం హైదరాబాదులోని బూర్గుల రామకృష్ణారెడ్డి భవన్ లో పదవి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రైతుల సమస్యలు పరిష్కరించుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి నల్ల మాస ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన వెంకన్నకు కమిషన్ సభ్యులు అధికారులు సిబ్బంది, తో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు టాటా ఏఐఏ మైక్రో ఇన్సూరెన్స్ పాలసీ

గరిడేపల్లి అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
టాటా ఏఐఏ మైక్రో ఇన్సూరెన్స్ పాలసీ పేదల కోసమేనని కామన్ సర్వీస్ సెంటర్) జిల్లా మేనేజర్ చీమ శ్రీచరణ్ మరియు టాటా ఏఐఏ కోదాడ మేనేజర్ పోలిశెట్టి సైదులు

అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన లింగం వీరమ్మ కల్మల్ చెర్వు గ్రామానికి చెందిన మీసాల ముత్తయ్య లు అనారోగ్యంతో మృతి చెందగా అగ్రికల్చర్ అధికారి త్రివేణి చేతుల మీదగా ఒక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున చెక్కులు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు వినియోగించుకోవాలని కోరారు. కుటుంబంలోని ప్రధాన సంపాదనాపరుని మరణం,తీవ్ర అనారోగ్య సమస్యలకు చికిత్స, వైపరీత్యాల్లో ధ్వంసమైన ఇళ్లు, వ్యాపారాల పునర్నిర్మాణం వంటి రిస్క్‌లను తట్టుకుని నిలదొక్కుకునేందుకు అవసరమైన మద్దతు ఇవ్వడమే పేదలకు టాటా ఏఐఏ మైక్రో బీమా స్కీమ్‌ల ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో సియస్సి కేంద్రం నిర్వాహకులు కూరపాటి యుగంధర్,మోదాల రవి, నాగమ్మ,సుజాత,ఆదిలక్ష్మి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి రామారావు కు అభినందనలు

కోదాడ టౌన్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థకు చైర్మన్ గా ఎన్నికైన కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగవీటి రామారావు నివాసము వద్ద మర్యాదపూర్వకంగా కలసిన,కోదాడ మండల ఆర్.ఎం.పి ,పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు భూతం శ్రీనివాస్. శాలువా పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. చైర్మన్ గా ఎన్నికైన రామారావు ఇంకా ఉన్నతమైన పదవులను అందుకోవాలని జిల్లాలోని గ్రంథాలయం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల ఆర్ఎంపీ సభ్యులు అంజిరెడ్డి, శ్రీనివాసచారి ,రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

ఏండ్ల కల నెరవేరిన వేళ.. ఆనందోత్సాహాల్లో రైతులు

నార్కట్ పల్లి, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):
నకిరేకల్ నియోజకవర్గ రైతుల సాగునీటికి ఆధారమైన నార్కట్ పల్లి

మండలంలోని బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టుకు గత రెండు రోజుల నుండి పంపుల ద్వారా నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా, శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని జల హారతి ఇచ్చిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఒక లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు యొక్క లక్ష్యం అని ఈ ప్రాజెక్టు ఉప్పు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి మరియు నకరేకల్ నియోజకవర్గ రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, జేరిపోతుల భరత్ గౌడ్,సట్టు సత్తయ్య. సమద్, వడ్డే గోని నరసింహ గౌడ్, వడ్డే భూపాల్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సూరిగల రమేష్ ఎన్నిక

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 26(ప్రజా జ్యోతి)
గుండాల మండలం తురుకులశాపురం గ్రామానికి చెందినటువంటి సురుగల రమేష్ తను గత 15 సంవత్సరాలుగా చాకలి జాతి గురించి ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ఉద్యమ సమయంలో తన వంతు తన జాతి గురించి అహర్నిశలు పనిచేస్తూ ఆపద అంటే నేనున్నానని ముందుకు వచ్చి జాతి కోసం జాతి మమేకం కోసం పనిచేస్తున్నటువంటి వ్యక్తి రమేష్

ఈ రోజు చాకలి వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతూ తనవంతు బాధ్యతగా జాతి బాగుకోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ జాతిని ముందుకు నడిపినట్టు వంటి వ్యక్తి కాబట్టి తను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సమస్యలను అధిగమిస్తూ జాతి కోసం పరితపిస్తున్నటువంటి వ్యక్తి ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి చాకలి ఐలమ్మ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్ర చాకలి కులస్తులు అందరికీ గర్వించదగ్గ విషయం నా ఎన్నికకు సహకరించినటువంటి సచివాలయ ఆవరణలో తెలంగాణ అమరుల స్ఫూర్తి చిహ్నం సాక్షిగా నాకు నియమించినటువంటి.
ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్ (కలం ఐదారి) అట్లాగే రాష్ట్ర కార్యవర్గానికి అందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతూ స్ఫూర్తి నాయకులను ఆదర్శంగా తీసుకుని.ముందుకు వెళుతూ.ప్రతి గ్రామంలో అలాగే మండలంలో జిల్లాలో రాష్ట్రంలో తన వంతు బాధ్యతగా గ్రామస్థాయి నుండి కమిటీలు వేస్తూ మండల కమిటీలు జిల్లా కమిటీలు వేస్తూ జాతిని ముందుకు తీసుకెళ్లడానికి.నా వంతు ప్రయత్నం గా పని చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అట్లాగే ఈ రోజు సమస్యల్లో ప్రధానమైనది చాకలి వాళ్ళ మీద జరుగుతున్నటువంటి అరాచకాలు అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచినటువంటి చాకలి ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని పోరాటం చేసి మన హక్కులని మనం కాపాడుకోవడానికి ఏకం కావాలని కోరడం జరిగింది ఏదైతే ప్రభుత్వాలు ప్రకటించినటువంటి పథకాలు ఉన్నాయో అవి అందరికీ అందే విధంగా పోరాటం చేస్తానని చెప్పడం జరిగింది.

మూసి పై ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం

పేదలకు న్యాయం జరుగుతుంటే ఓర్వలేక పోతున్నరు

నేడు జరిగే మూసి ప్రక్షాళన మానాయికుంట సమావేశాన్ని విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్

తుంగతుర్తి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)
మూసి ప్రక్షాళన పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మూసి లోని పేదలకు, మూసి పరివాహక ప్రాంత రైతులకు న్యాయం

జరుగుతుంటే చూస్తూ ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ మండిపడ్డారు. శనివారం తుంగతుర్తిమండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నేడు మానాయికుంట మూసి బ్రిడ్జిపై తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశానికి మండల పరిధిలో ఉన్నటువంటి మండల నాయకులు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి ల వైఖరిని ఖండించే విధంగా విజయవంతం చేయాలని కోరారు.గత బిఆర్ఎస్ సర్కారు హయాంలో ఏరోజు అక్కడి పేదల భద్రత గురించి గానీ, మూసి ప్రాంత రైతాంగం గురించి గానీ ఆలోచించలేదని అన్నారు.మూసి కలుషిత నీరుతో పంటలు పండక పోవడంతో నష్టపోతున్న రైతుల కష్టాలు తెలుసు కాబట్టి స్వతహాగా రైతు అయిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ ప్రాంత రైతులను మూసి మహమ్మారి నుండి కాపాడే బాధ్యతను తీసుకొని నిర్వహిస్తున్న మూసి పునర్జీవ సమావేశానికి మద్దతు తెలుపాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనుక్,కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను,మాచర్ల అనిల్ క్యాస్ట్రో, మిరియాల నాగన్న, బొంకూరి నాగయ్య, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

– హెల్మెట్ తప్పక ధరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

– ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

నల్లగొండ, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):
అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యలయం లోని అమరవీరుల స్థూపం వద్ద నుండి ప్రారంభమై క్లాక్

టవర్, గుండెగోని మైసయ్య గౌడ్ విగ్రహం,ప్రకాశం బజార్, వయా డీఈఓ ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది పట్టణ యువకులతో ఉత్సాహంగా సాగిన బారి బైక్ ర్యాలీ.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ప్లాగ్ డే నిర్వహిస్తున్నాము. వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని, దీనిలో భాగంగా ఈ రోజు పట్టణ కేంద్రంలో ఎందరో అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు శాంతి భద్రతల పరిరక్షణలో విధి నిర్వహణ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వారి ఆత్మ శాంతి కలగాలని అన్నారు జిల్లా పోలీస్ ప్రజా సంక్షేమం కొరకు శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.అలాగే ర్యాలీ సందర్భంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ కొరకు హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన వాహనదారులు మరణించడంజరుగుతోందని,ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్పి డి.ఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, డానియల్, సైదులు, నాగరాజు, కొండల్ రెడ్డి, ఆర్ ఐ లు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ముందు ధర్నాకు దిగిన తల్లితండ్రులు

బడికి తాళం వేసి నిరసన తెలిపిన గ్రామస్తులు

చింతపల్లి అక్టోబర్ 26(ప్రజాజ్యోతి
చింతపల్లి మండలం నెల్వలపల్లి ప్రాథమికొన్నత పాఠశాల ముందు గ్రామస్థులు శనివారం ధర్నాకు దిగారు. నెల్వలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికొన్నత పాఠశాలకి మొత్తం ఏడు ఉపాధ్యాయ పోస్టులు ఉండగా పాఠశాలలో ప్రస్తుతం ముగ్గురి ఉపాధ్యాయులతోనే విద్యార్థులకు పాటలు బోదిస్తున్నారని విద్యార్థుల తల్లితండ్రులు బడికి తాళం వేసి నిరసన వ్యక్తం

చేశారు.ఈ పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ విద్య బోధన ఉంది.అయితే ఇదే పాఠశాలకు నూతనంగా డీఎస్సీ నియామకాల్లో వచ్చిన ఓ ఉపాధ్యాయురాలు కొద్దిరోజులకే ఇక్కడి నుండి డిపిటేషన్ మీది పోలేపల్లి రాంనగర్ లో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలకు వెళ్లినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మా పాఠశాలకు నియమితులైనటువంటి ఉపాధ్యాయురాలు మా పాఠశాలకె తిరిగి రావాలని అక్రమ డిప్యూటేషన్లు అమలు చేస్తున్న జిల్లా విద్యాధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ ధర్నాలో గజ్జల వెంకట్ రెడ్డి, గొడ్డటి మధు,గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలి: నాగచారి

చిలుకూరు అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):
రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని రైతు రక్ష కోఆర్డినేటర్ నాగ చారి అన్నారు. మండల కేంద్రంలో రైతులకు విద్యుత్

మోటారును సెల్ ఫోన్ ద్వారా ఎలా నిర్వహించుకోవాలో అవగాహనను శనివారం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరా మోటారుకి రావడాన్ని, పోవడాన్ని, కరెంటు లో వోల్టేజ్ సమస్యను, మోటార్ల తలేత్తే ఇతర సమస్యలను సెల్ ఫోన్ ద్వారా సమాచారాన్ని రైతుకు అందజేసి మోటార్లు కాలిపోకుండా కాపాడి రైతులకు మేలుచేస్తుందని వివరించారు. ఈ స్టార్టర్లు కావాల్సినవారు ఈ సెల్ నెంబర్ 9848214251 లో సంప్రదించగలరని తెలిపారు.కార్యక్రమంలో మాదాసు రాజు, మాదాసు వెంకటి, మాదాస్ గోపి, గోగుల వీరభద్రం, బెల్లంకొండ లక్ష్మణ్ పాల్గొన్నారు.

పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లాలో 21 వ అఖిల భారత పశుగణనను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కె హన్మంత్ జెండగే

యాదాద్రి భువనగిరి. అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికాం డాఎఎ వి. కృష్ణ, మండలాల పశు వైద్యాధికారులు డాం శ్రీకాంత్, డాబి " శివరామకృష్ణ, ఔ" సంతోష్, డాఎఎ అనిల్ కుమార్ లతో కలిసి, పశు

గణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప శుగణన సర్వే నాలుగు నెలల పాటు ఉంటుందని వచ్చే ఏడాది ఫిబ్రవరి, 25 వరకూ కొన సాగుతుందనీ, శిక్షణ పొందిన 130 మంది ఎస్తూ మరేటర్లు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు, (17) మండలాలలోని (421) గ్రామ పంచాయితాలు మరియు వాటి శివారు గ్రామాలు అన్నింటిలోనూ, ఇల్లులు తిరిగి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, ఎందులు కుక్కలు, బాతులు, కోళ్ళు, గాడిదలు, గుర్రాలు మొదలైన వాటి సంఖ్య వివరాలు సేకరించి, మొబైల్ యాప్ ద్వారా అనేక్ లో పొందు పరుస్తారనీ చెప్పారు. కాబట్టి పశుపోషకులు వారి వద్దకు వచ్చిన ఎన్యూమరేటర్లకు సవంకరించి, పశువుల వివరాలను తెలుప వలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

వాత్సల్య ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలలో వ్యాసరచన పోటీలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ సంతోష్ కుమార్

భువనగిరి, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):
పోలీస్ అమరవీరుల వారోత్సవాల,సందర్భంగా తెలంగాణ,రాష్ట్రపోలీసు శాఖ వారు,నిర్వహించిన ఆన్లైన్ వ్యాసరచన,పోటీలలోవాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ నందు పాలిటెక్నిక్ విద్యా ర్థులకువిచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం"అని శీర్షిక పై వ్యాసరచన,పోటీలను నిర్వహించడం జరిగింది. వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం తోపాటు వాత్సల్య ఫార్మసీ కళాశాలల విద్యార్థులకు"తెలంగాణను డ్రగ్స్,రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడంలో నా పాత్ర"అనే శీర్షిక పైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి రూరల్,సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యార్థులకు,అవగాహన కలిగించి వ్యాసరచన పోటీలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు అలవాట్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటిని అలవాటు చేసుకొని తమ జీవితాలను నాశనం చేసుకోకుడదని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం లొ డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను బ్యాన్ చేయడం జరిగిందని గుర్తు చేసారు. వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ,పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా,నిర్వహించిన వ్యాసరచన పోటీలకు మా కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు.అదే విధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి వ్యాసరచన పోటీలు బాగా ఉపయోగపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమం లొ ప్రిన్సిపల్ బి,వెంకట రెడ్డి, వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గాప్రసాద్, ఇంచార్జ్ రామకృష్ణ,అకాడమిక్ ఇంచార్జ్ సురేష్ తోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

బీ.సీ కమిషన్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, అక్టోబర్ 26 : రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటనను పురస్కరించుకుని శనివారం ఐ.డీ.ఓ.సీలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆయా శాఖల అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరిస్తూ, బాధ్యతలను పురమాయించారు.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయాలు సేకరిస్తుందని అన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వారు, భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. అభిప్రాయాల సేకరణ కోసం విచ్చేస్తున్న బీ.సీ కమిషన్ పర్యటన గురించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కమిషన్ పర్యటనను పురస్కరించుకుని ఆయా శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా పాటించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అత్యంత కీలకమైన అంశంపై కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న దృష్ట్యా, ఈ ప్రక్రియకు ఎక్కడ కూడా ఏ చిన్న అవాంతరం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించేందుకు హాజరయ్యే వారికి సహకరించేందుకు వీలుగా రెండు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ హెల్ప్ డెస్క్ ల వద్ద సరిపడా సిబ్బందిని, అవసరమైన స్టేషనరీని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను అందజేయాల్సి ఉన్నందున రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్ విభాగాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వినతి పత్రాలతో కూడిన పూర్తి వివరాలు, వీడియోలు, ఫోటోగ్రాఫ్స్ తదితర వాటిని కమిషన్ కు సమర్పించాల్సి ఉన్నందున అన్నింటినీ జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. కాగా, ఎలాంటి ఒడిదుడుకులకు తావులేకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు తెలిపారు. సన్నాహక సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీబీసీ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి 29 వరకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై ఛాయా చిత్ర ప్రదర్శన

- డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' పై వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహణ
- ఫోటో ఎగ్జిబిషన్ లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి
- సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్

ఆర్మూర్, అక్టోబర్ 26 :ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చెంది న సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్స వం సందర్భంగా ఈ నెల 28 నుంచి 29వ తేదీ వరకు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పై రెండు రోజుల పాటు ఛాయాచిత్ర పదర్శన ఏర్పాట్లు చేసినట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు.*అందులో భాగంగా సిబిసి ఫీ ల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" పై విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, రంగోలి పోటీలను ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కాలే జ్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ.... వ్యాస రచన, రంగోలి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" ఫోటో ఎగ్జిబిషన్ లో అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఈ నెల 28వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఆర్మూర్ ఎమ్మెల్యే , ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభిస్తారని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్‌బీ) కింద జత చేసిన హర్యానా, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ ఆసక్తికరమైన అంశాలు, కళా రూపాలు, వంటకాలు, పండుగలు, స్మారక చిహ్నాలు, పర్యాటక ప్రదేశాలు, క్రీడలు మొదలైన వాటిని తెలియజేసేలా ఈ ఛాయా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఎగ్జిబిషన్ 2024 అక్టోబర్ 28 నుంచి 29వ వరకు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఉచితంగా వీక్షించేందుకు తెరిచి ఉంటుందన్నారు. కావున ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఛాయా చిత్ర ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ చింతం గంగారాంకు ఘనంగా నివాళులు

బోధన్ ప్రతినిధి అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): రెంజల్ మండలంలోని తాడ్బిలోలి గ్రామంలో శనివారం రోజున కామ్రేడ్ చింతం గంగారం కు నివాళులర్పించి సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలాభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న మాట్లాడుతూ.సమాజంలో తానే కాదు తనతో పాటు అందరూ బాగుండాలని కామ్రేడ్ చింతం గంగారం కోరుకున్నాడని అలాంటి దోపిడీ అసమ్మనతలు సమాజానికై పోరాడాలనిఅఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న మాట్లాడుతూ సాలూర మండల ఖాజాపూర్ గ్రామానికి చెందిన చింతం గంగారంకు నివాళులర్పించడం జరిగింది తన గ్రామానికి చెందిన ప్రజల గురించి కాకుండా ఇతర గ్రామాల ప్రజల సమస్యలపై చర్చించేవాడని వాటి పరిష్కారం కై తపనపడేవాడని తక్కువ కులాల వారిని చిన్నచూపు చూసే వారిపై పేదలను దోపిడీ చేసే వారిపై గట్టిగా పోరాడే వాడని కామ్రేడ్ వడ్డెన్న గుర్తు చేశారు.కామ్రేడ్ చింతం గంగారం బడుగు బలహీనులకు కష్టాల్లో ఉన్నవారికి ధైర్యాన్ని ఇచ్చేవాడని ఆయన మరణం పేద ప్రజలకు తీరని లోటని కామ్రేడ్ గంగారం ఆశించి అస మానతలు లేని సమాజానికై పోరాటమే మనం అర్పించే నిజమైన నివాళులు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్. మండల అధ్యక్షులు వడ్డెన్నా. మిద్దె పెద్దలు.. అఖిలభారత ప్రగతిశీల కార్మిక సంఘం రెంజల్ మండల్ కార్యదర్శి షేక్ నసీర్. మండల ఉపాధ్యక్షులు మన్నే పోశెట్టి. మండల కోశాధికారి. సిద్ధ పోశెట్టి. హమీద్ సుదర్శన్ గౌడ్.ముక్కిక్లా లక్ష్మన్.బట్టల హైమాద్. తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల అమ్మకాలపై గందరగోళం

- అమ్మకానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు...!
- పెద్ద మొత్తంలో లావాదేవీలు...!
- దళారుల చేతిలో ప్రభుత్వ కేంద్రాలు...!?

రాజంపేట, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) ఖరీఫ్ సీజన్ నుండి ప్రతి క్వింటా వరి ధాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించడం ద్వారా కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున గిరాకీ పెరిగింది. కానీ, ఈ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు వాస్తవంగా రైతులకు చేరుతాయా లేదా అన్న అనుమానాలు, అటు రైతుల్లో ఆందోళనకు, ఇటు కేంద్రాల నిర్వహణలో గందరగోళానికి దారితీస్తున్నాయి.రాజంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రతి ఏడాది ఐకెపి, జిసిసి, పిఎసిఎస్ వంటి సంస్థలు కొనుగోలు కేంద్రాలను మంజూరు చేస్తుంటాయి. అయితే, ఈ సంవత్సరం కొత్త అభ్యర్థులు కేంద్రాల పట్ల ఆసక్తి చూపడంతో, కేంద్రాలకు డిమాండ్ భారీగా పెరిగిపోయింది. ఈ డిమాండ్ వల్ల కొనుగోలు కేంద్రాలు కొందరి చేతుల్లో అమ్ముడవుతున్నాయన్న వదంతులు సైతం వెలువడుతున్నాయి. ఇలాంటి ప్రచారాలు, పలు గ్రామాల్లో రైతుల చెవుల్లో పడటంతో, రైతులు తమ ధాన్యం సకాలంలో అమ్ముకోవచ్చా లేదా అన్న భయాందోళనతో ఉన్నారు. సకాలంలో ధాన్యం అమ్మకాలు జరగకపోతే, ఎగుమతులు కూడా సక్రమంగా సాగుతాయా అన్న సందేహాలు వారి మధ్య నెలకొన్నాయి. ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం మంజూరు చేసే కేంద్రాలు వాస్తవంగా రైతులకు అందుతాయన్న నమ్మకాన్ని బలపరచే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆపాఠశాలలో ఇద్దరు విద్యార్థులు..ఒక ఉపాధ్యాయురాలు..!

ఎల్లారెడ్డి అక్టోబర్ -26(ప్రజా జ్యోతి) ఆపాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ఒక ఉపాధ్యాయురాలు ఉన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా డీనోటీఫైడ్ ట్రైబల్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇద్దరు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయురాలు విద్యను బోధిస్తుంది. ఆ పాఠశాలలో సింధు నాలుగోవ తరగతి, మరో విద్యార్థినీ రెండోవ తరగతి విద్యార్థులు ఉన్నారు. గత 15 సంవత్సరాల క్రితం ఈ పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థులు విద్యను అభ్యశించారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో వేల రూపాయలు ఖర్చు చేసి నిర్మించింది. ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులకు పాఠశాల కొనసాగడం అంటే చిత్రంగా ఉంది. ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచే పాఠశాలకు విద్యార్థులను కల్పించే విధంగా చర్యలు చేపట్టి విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిందిగా తండా వాసులు కోరుతున్నారు.

27న బోధన్ శ్రీరామ మందిరంలో త్యాగరాజస్వామి అరాధనోత్సవం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఈ నెల 27న బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లోని సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి శతగళ ఆరాధన ఉత్సవాన్ని విజయవంతం చేయాల్సిందిగా కార్యక్రమ నిర్వాహకులు ప్రతాప శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులైన స్వర్గీయ ప్రతాప అన్నపూర్ణ, స్వర్గీయ రామకృష్ణయ్య జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దాదాపుగా 100 పైచిలుకు సంగీత కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత ఆచార్యులు డాక్టర్ మండా సర్వేశ్వరరావు, కర్ర టి స్వప్న రాణి, శ్రీ రాకేష్ వైద్య,అతిథులుగా శేషతల్ప సాయి కందకుర్తి యాదవ రావు, డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాల్గొంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగీత సాహిత్య అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకుల పక్షాన ప్రతాప గౌరీ శంకర శాస్త్రి,ప్రతాప సత్య సాయిబాబా తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో సంగీతాచార్యులు డా.టి స్వప్న రాణి, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, చంద్రాచార్య భాస్కర్ రాజు పాల్గొన్నారు.

విక్లీ మార్కెట్ లో గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్: నిజామాబాద్ నగరంలోని విక్లీమార్కెట్ (అంగడి బజార్) కల్లు బట్టి వద్ద ఓఒక మహిళ మృతి చెందిం ది. ఈ సంఘటన శనివారం మధ్యహ్నం జరిగింది. సుమారు 35 40 సంవత్సరాల వయసు గల మహిళ వీక్లీ మార్కెట్, కల్లు భట్టి దగ్గర పడిపోయి చనిపోయిందని, ఎవరైనా గుర్తు పట్టిన చో నిజామాబాద్ ఓకటవ టౌన్ పోలిస్ స్టేషన్ లో గాని, సెల్ నంబర్ 8712659837 5 సమాచారం అందించాలని ఎస్ హెచ్ రఘుపతి తెలిపారు. మహిళ మృతదేహంను జిల్లా జనరల్ ఆసుపత్రి మార్చూరి కి తరలించినట్టు తెలిపారు.

రెంజల్ మండలీ పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

బోధన్ ప్రతినిధి అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): రెంజల్ మండలంలో పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా మెహబూబ్ అలీ (సాటాపూర్), ఉపాధ్యక్షులుగా రజని (మౌలాలితండా),జనరల్ సెక్రటరీగా శ్రీకాంత్ (భగేపల్లి),కోశాధికారిగా సాయిలు (నీలా),సంయుక్త కార్యదర్శి గా శిబా శబ్నం (దండిగుట్ట),పబ్లిసిటీ ఆర్గనైజషన్ గా కృష్ణ (కునేపల్లి), గౌరవ సలహాదారులుగా రాజేందర్ రావు, రాఘవేందర్ గౌడ్,వెంకట రమణ, మరియు ఈ సి మెంబర్లుగా సలాం (దూపల్లి), రాణి (బోర్గం),సలహాదారులు గా కొట్టురు రాజు,(వీరన్నగుట్ట), సునీల్ యాదవ్ (అంబేద్కర్ నగర్),సాయిబాబా (కిషన్ తండా),భాస్కర్ (పేపర్ మిల్)గా నియమింపబడ్డారు.

పెరటి కోళ్లను డిపిఎం సందర్శించారు

రాజంపేట, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) రాజంపేట మండల పరిధిలోని అర్గొండ గ్రామంలో శనివారం పెరటి కోళ్ల మదర్ యూనిట్‌ను డిపిఎం వకుళ సందర్శించి, పెంపకం విధానంపై ప్రశంసలు కురిపించారు. లబ్ధిదారులు తుల మమత, మరియు భూలక్ష్మి, దంపతులు సమర్థవంతంగా ఈ యూనిట్‌ను నిర్వహిస్తున్నారని అభినందిస్తూ, వారి కృషిని కొనియాడారు. మమత మాట్లాడుతూ, 45 రోజుల చిన్న కోడిపిల్లలను తక్కువ ధరకు కొనుగోలు చేసినా, ప్రస్తుతం వాటి బరువు మరియు ధరలు పెరిగాయని వివరించారు. ఈ కోళ్ల ధర డిసెంబర్‌లో కేజీ స్థాయికి చేరుకొని, రూ.500 నుండి రూ.600 వరకూ పెరిగే అవకాశం ఉందని అంచనా. వ్యవసాయంతో పాటు కోళ్ల పెంపకం వారికి ఆర్థికంగా లాభదాయకంగా మారుతుందని, ఇది తమకు ఆనందాన్ని కలిగిస్తోందని ఆమె తెలిపారు. ఈ సందర్శనలో ఏపీఎం రాజేందర్, ఏపీఎం సాయిలు, సిసి సాయిలు, రైతులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువకుడు మృతి

రాజంపేట, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని శేర్ శంకర్ తండా గ్రామానికి చెందిన కాట్రూట్ శ్రీనివాస్ (వయస్సు 26 సంవత్సరాలు) శుక్రవారం సాయంత్రం తన ఇంట్లో ఉరి వేసుకొని మృతిచెందాడు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

వరి ధాన్యం కొనుగోలు అవగాహన సదస్సు

- పిఎసిఎస్ చైర్మన్ సదాశివరెడ్డి

రామారెడ్డి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) ఉమ్మడి మండల వ్యవసాయ సహకార సంఘం పరిధిలోనిఅడ్లూరు ఎల్లారెడ్డి సొసైటీ నందు సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి అధ్యక్షతన వరి కొనుగోలు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడమైనది. కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన కల్పించడానికి జిల్లా సాహకార అధికారి రామ్మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సిబ్బందితో మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈసారి సన్న రకాలకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్న సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లో సన్నం వడ్లల్లో దొడ్డువడ్లు కల్వకుండ చూసుకోవాలని ఏఈవో, ఏవో, ధ్రువీకరించిన వాటిని తూకం వేసి మిల్లుకు పంపివ్వాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ సాయిలు, సూపరింటెండెంట్ ప్రశాంత్, సీఈవో బైరయ్య, వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్లు నారాయ ణరెడ్డి, భత్తుల రాములు, ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ సిబ్బంది, లింగమూర్తి, నవీన్, గంగరాజు, బైరేష్, కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాజంపేట, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నందుకు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థులు హైదరాబాద్ గచ్చిబౌలిలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. 3, 4, 5వ తరగతి విద్యార్థులు కూడా పాల్గొనబోతున్నారు. స్థానిక కోచ్‌ల పర్యవేక్షణలో నిర్వహించిన ఎంపికా పోటీల్లో ప్రతిభ చూపిన ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనబోతుండటంతో ఉపాధ్యాయులు వారిపై గర్వం వ్యక్తం చేశారు.

హిందూ దేవాలయాలపై దాడులు చేసినవారిని శిక్షించాలి

- హిందూ సంఘాల నాయకులు డిమాండ్
- నాగిరెడ్డిపేట్ లో బంద్ ప్రశాంతం

నాగిరెడ్డిపేట్,అక్టోబర్26(ప్రజాజ్యోతి): హిందూ దేవాలయాలపై దాడులు చేసినవారిని కఠినంగా శిక్షించాలని నాగిరెడ్డిపేట్ మండల హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేసారు.శనివారం హిందూ దేవాలయాల ధ్వసంపై నాగిరెడ్డిపేట్ హిందూ సంఘాల పిలుపు మేరకు మండల కేంద్రంలో చేపట్టిన బంద్ విజయవంతం అయింది .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వాణిజ్య,వ్యాపార సముదాయాల దుకాణాలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ ను పాటించారు మండల కేంద్రంలోని హిందూ సంఘాల నాయకులు స్థానిక నల్ల పోచమ్మ దేవాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వాహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హైదరాబాద్‌లోని ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్మగ్రహ దీక్ష కరపత్రం ఆవిష్కరణ

కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్26 ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలంటూ టిపియూఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్ష కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నేటికి సంవత్సరం కావాల్సిన ఉపాధ్యాయులకు అందవలసిన పెండింగ్ బిల్లులు, డిఎ, పిఆర్సి లను వెంటనే ప్రకటించాలని ఆయన తెలిపారు. టిపియుఎస్ ఆధ్వర్యంలో 28వ తేదీన తాహసిల్దార్ లకు వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అయుధాలపై విద్యార్థులకు అవగాహన

* ఎస్ఐ శంకర్

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయుధాల పనితీరు, పోలీసుల విధులు, రికార్డులు, కమ్యూనికేషన్ సిస్టం, లాకప్, ఎఫ్ఐఆర్, డయల్-100 తదితర అంశాలపై ఎస్ఐ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుధాలు చట్టాలపై అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుజ్జారి రవి విద్యార్థులకు 500 పై అవగాహన కలిగించినందున ఎస్ఐ మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునిత, విట్టల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగదేవపూర్, అక్టోబర్26(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలం బిజి వేంకటాపూర్ గ్రామంలోని చికోటీ నవ్య కు వైద్య ఖర్చులు నిమిత్తం మంజూరైన రూ. 21 వేల సిఎం సహాయనిది చెక్కును శనివారం బాధిత కుటుం సభ్యులకు మండల పార్టీ అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అందజేశారు.కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు పోకల బాబు, మాజీ కొండ పోచమ్మ డైరెక్టర్ నరేష్, మాజీ అధ్యక్షుడు రాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, గ్రామ యూత్ అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు మల్లేశం, రామస్వామి, వెంకటేష్, సత్యనారాయణ, భాస్కర్, ఇంద్రసేనా, కొండైయ్య, యూత్ నాయకులు వెంకటేష్, గణేష్ , రూపేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

రాయపోల్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి. దౌల్తాబాద్ మండలం లోని మొండిచింత నుండి రాయపోల్ మండలం బేగంపేట వరకు గల రోడ్డు విస్తరణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలని, రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. అలాగే దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ను కోనాపూర్ లో పరిశీలించారు. కాలువ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. రానున్న నాలుగు నెలల్లో మండల వ్యాప్తంగా నూతన రోడ్ల నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, నాయకులు బండారు లాలు, స్వామి,ఆది వేణుగోపాల్, మల్లారెడ్డి, పడాల మల్లేశం, సంపత్ రెడ్డి, ఎల్లయ్య, మల్లేశం, చంద్రారెడ్డి, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు....

ఒకప్పుడు స్కూల్ భవనం మహిళా మండలి భవనం కోసం మధ్యలోకి కూల్చి వేశారు

- దాదాపు 100 చదరపు గజాల స్థలంలో మహిళా మండలి నిర్మాణం కోసం మధ్యలోకి కూల్చివేసిన వైనం
- బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శి గ్రామసభ ఏర్పాటు చేయకుండానే రేషన్ షాప్ కోసం తీర్మానించాడు
- మహిళా మండలి భవనం లేక రోడ్లపై మహిళలు సమావేశం చేయాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు
- రేషన్ షాప్ కు ఇవ్వద్దు మహిళా మండల్ భవనం నిర్మించాలని మహిళలు విన్నపం

మనోహరాబాద్,అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఒకప్పుడు స్కూల్ భవనంగా ఉన్న స్కూల్ భవనం శిథిలావస్థగా చేరడంతో భవనాన్ని మధ్యలోకి కూల్చివేసి మహిళా మండలం భవనం నిర్మాణం చేస్తామని గత పాలకవర్గం తీర్మానించి కాంట్రాక్టర్కు అప్పచెప్పారు.శనివారం మహిళలు ఒకప్పుడు స్కూల్ భవనాన్ని మహిళా మండలి గా ఏర్పాటుచేసి నిర్మానిస్తామని చెప్పి మాట మార్చారని మహిళా మండలి మహిళలు ఆరోపిస్తున్నారు. రోడ్ల పై నే గత కొంతకాలంగా సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువాయాడని మహిళలు వాపోయారు.బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న తాసిల్దార్ రేషన్ షాప్ ఏర్పాటు కోసం స్థలం చూసి స్థలంలో రేషన్ షాప్ ఏర్పాటు చేస్తామని తెలపడంతో మహిళలు రేషన్ షాప్ ఎలా ఎవరికి తెలియకుండా రేషన్ షాప్ కోసం చూపిస్తున్నారని పలువురు మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని మహిళా మండలి భవనం ఏర్పాటు చేయాలని గ్రామ మహిళలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీలను పట్టివేత

- తూప్రాన్ సిఐ రంగాకృష్ణ
- టి జి ఐ ఐ సి భూములను డ్యూటీ చేస్తున్న అక్రమార్కులు కొందరు వ్యక్తుల అరెస్టు
-- భారీ ఎత్తున టిప్పర్ లారీల హిటాచిల పట్టివేత

మనోహరాబాద్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలో కొండాపూర్ టి జి ఐ ఐ సి పరిశ్రమలకు అనుమతులు లేకుండా అర్ధరాత్రి పూట భారీ ఎత్తున కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారు. తూప్రాన్ సీఐ రంగా కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామ శివారులో అర్ధరాత్రి పూట 10 టిప్పర్ లారీలు ఐదు హిటాచిలతో పి జి ఐ ఐ సి భూముల్లో నుంచి అక్రమంగా మట్టి తరలించి వేలాది రూపాలు సొమ్ము చేసుకుంటున్నారు. టి జి ఐ ఐ సి వారి ఫిర్యాదు మేరకు శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు దాడులు నిర్వహించి పది టిప్పర్ ఐదు హిటాచిలను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రిపూట కొండాపూర్ పరిశ్రమల అక్రమంగా మట్టి తరలిస్తున్నారు.అందులో కొందరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలిపారు. ఇదిలా ఉంటే టిప్పర్ లారీల హిటాచిల యజమాన్యాలు ఎక్కడైనా అనుమతులు లేకుండా మట్టి తరలించినట్లు తెలిస్తే లారీల హిటాచిల యజమాన్యాలపై కూడా కేసులు నమోదు చేస్తామని సీఐ రంగా కృష్ణ హెచ్చరించారు. టి జి ఐ ఐ సి వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు. ఈ ఆపరేషన్ లో మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, ఏ ఎస్ ఐ మూర్తి, ఏ ఎస్ ఐ చంద్రమోహన్, శ్రీనివాస రాథోడ్, సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టపాసుల వ్యాపారాలపై సమగ్ర విచారణ జరపాలి

కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం అంజేసిన సి సి ఆర్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : దీపావళి పండుగను పురస్కరించుని సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న టపాసుల వ్యాపారలపై సమగ్ర విచారణ జారపాలని కోరుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సెంట్రల్ ఫర్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిసి ఆర్ సంస్థ జిల్లా అధ్యక్షుడు గుండ్ల శివ చంద్రం, సెంట్రల్ కమిటీ కార్యదర్శి సాజిద్ మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసే టపాసుల విక్రయ కేంద్రాలలో అంత అవకతవకలు జరుగుతున్నాయాన్నారు. దాదాపు 7 ప్రభుత్వ శాఖల అనుమతులు అవసరం అయినా వ్యాపారులు జీరో బిసినెస్ కు తేర లేపుతారని ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు ప్రభుత్వానికి చూపే లెక్కలు ఒక విధంగా ఉంటే క్షేత్ర స్థాయిలో అన్ని అవకతవకలే నడుస్తాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. టపాసులు కొనే కన్స్యూమర్ లకు కనీసం ఒరిజినల్ బిల్లు కూడా ఇవ్వరన్నది బహిరంగ రహస్యమే అన్నారు. ఇక టపాసుల ఎం ఆర్ పి రేట్లు చూస్తే మతిపోతుందని ఎమ్మార్పి ఎంత నిర్ణయించాలి అన్న విషయం పై అవగాహన లేదన్నారు. శివ కాశి నుండి కిలోల లెక్కన తెచ్చి ఇక్కడ రెండు మూడు రోజుల పాటు అందినకాడికి దోచుకుంటానన్న ఆరోపణలు కొన్ని సంవత్సరాలనుండి వినిపిస్తున్నయి.. ఇదంతా పండుగ వరకే ఉంటుందని ఆ తర్వాత ఎవరి పనుల్లో వాళ్ళు బిజి అయిపోతారన్నారు... ఈ విషయం పై సీసీ ఆర్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామని... ఈ సంవత్సరం.. టపాసుల వ్యాపారం పై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ ఖాజనకు, అలాగే సామాన్యులా జేబులకు చిల్లు కొడుతున్న వ్యాపారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కొరమాన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన
-- చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి): తొగుట మండలం లోని లింగాపూర్,వెంట్రావుపేట,జప్తి లింగారెడ్డి పల్లి, తుక్కాపూర్ ,ఎల్లారెడ్డిపేట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు జరిపాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వడ్లకి క్వింటాల్ కి 2.320రూపాయలను రైతులకు చెల్లిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫి చేసి రైతులును ఆదుకోవడం జరిగిందని తెలియజేశారు రుణమాఫి కానీ రైతులు ఆందోళన చెందవద్దని తొందరలోనే ప్రతి రైతుకు రుణమాఫి చేస్తాం అని హామీ ఇచ్చారు అలాగే ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలనిజం చేస్తామని ఐకెపి సెంటర్ లో రైతుల వడ్లు సకాలంలో కొనుగోలు చేయాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మాజీ ఎంపీపీలు గాంధారి లతా నరేందర్ రెడ్డి,గంట రేణుకా రవీందర్, మాజీ సర్పంచ్ లు అనిత నర్సింలు, పాగాల కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి మండల పార్టీ ఉపాధ్యక్షులు అనిల్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,మల్లారెడ్డి,యెన్నం భూపాల్ రెడ్డి,పంది రాజు, రాములు, సంతోష్ ,బర్రింకల స్వామి, చిక్కుడు ఉపల్లయ్య,రాజు,భాస్కర్,లింగాల కృష్ణ, షాహిన్ పశా,జిడిపల్లి స్వామి,నరేష్, జంగపల్లి స్వామి నరేష్ మురళి NSUI మండల అధ్యక్షులు ప్రవీణ్ కాంగ్రెస్ యూత్ నాయకులు షఫీ,ప్రశాంత్,సాజిద్, తదితరాలు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్సీ

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక/ కుకునూరు పల్లి : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ యాదవరెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. కుకునూరుపల్లి మండల పరిధిలో గల మేదీనిపూర్, మాత్ పల్లి, బొబ్బాయిపల్లి, తిప్పారం, గ్రామలలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్సీ యాదవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులందరూ పొలాల వద్ద ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అధికారులకు సహకరించాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, కామన్ గ్రేడ్ కి 2300 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తోందని, సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు కుకునూరుపల్లి, చిన్న కిష్టాపూర్ గ్రామలలో ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. ఈ కేంద్రాలలో సన్న రకం విక్రయిస్తే ప్రభుత్వం నుండి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామల నేతలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యా దానం మహా దానం

-ఎమ్మెల్యే సతీమణి సామాజిక సేవకులు అనుపమ రెడ్డి

నారాయణఖేడ్ అక్టోబర్ 26(ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం దాతలు నిరంతరం సహకారం అందించడం గొప్ప పుణ్య కార్యమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి సామాజిక సేవకులు అనుపమ రెడ్డి అన్నారు. శనివారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్పాఠశాల విద్యార్థుల కోసం చంద్రశేఖర్ ఆచార్య పూర్వ విద్యార్థి నీరుడి మహేశ్వరి సహకారంతో 20వేల కంప్యూటర్ సిస్టంను అదేవిధంగా సాఫ్ట్వేర్ పుప్పాల కిరణ్ సౌజన్యంతో 20వేల విలువగల నాలుగు తరగతి ధ్వని సిస్టమ్స్ ను అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఈ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పీజీహెచ్ఎం మన్మధ కిషోర్ మరియు చంద్రశేఖర్ ఆచార్య కృషి ఫలితంగా 800 మంది విద్యార్థులకు నాలుగు లక్షల విలువల బ్యాగులను సెవోద్గం ఫౌండేషన్ అందించడం తోపాటు ఎన్నారై సహకారంతో 30 వేల సౌండ్ సిస్టంను. క్రీడా సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సంజీవరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని దీనికి తోడు స్వచ్ఛంద సంస్థలు కూడా తమ సహకారాన్ని అందించాలన్నారు. రాబోవు రోజుల్లో దాతల సహకారంతో ఈ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వచ్చినప్పుడే గురువులకు గౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్, సాఫ్ట్వేర్ పుప్పాల కిరణ్ , మహేశ్వరీ జగదీశ్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రావ్, చంద్రశేఖర్ ఆచార్య, రాజయ్య, రాజశేఖర్, సంగ్రామ్, జైపాల్ రెడ్డి, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

నూరేళ్ల నా ఊరు "గేయ కావ్యానికి గాయకుల ఎంపిక

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : "నూరేళ్ల నా ఊరు" గేయ కావ్యానికి ఉమ్మడి మెదక్ జిల్లా గాయకుల ఎంపిక ఈ నెల 29 న సిద్దిపేట లో జరుగుతుందని కవి, గాయకులు వరంగల్ శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చారిత్రక పాటలో పాల్గొనడానికి మంచి అవకాశమన్నారు.100సంవత్సరాల పల్లె చరిత్ర, మానవ జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలను, మానవీయ విలువలను చాటి చెప్పే విధంగా గాయకుల ఎంపిక చేస్తామన్నారు. అప్పటి యాస భాషలతో కూడినమొబైల్ విలువైన సాహిత్యాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో243 చరణాల గేయకావ్యాన్ని రచించి, దీనిని 243 మంది గాయనీ గాయకులతో పాడించి చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు చేయాలనే ఆలోచనతో ముందుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి గాయనీ గాయకులను ఎంపిక చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మ్మడి మెదక్ జిల్లా కళాకారులందరూ తరలివచ్చి ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కవి రచయిత వరంగల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ నెల 29 న మంగళవారం ఉదయం 10:30 గంటలకు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీవానుభవ మండపం లో గాయకుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ళాకారులు చీకోడు నరసింహులు, మద్దెల నర్సింలు, డప్పు బాబు, జూపాక శివ, గోల్కొండ బుచ్చన్న, ముక్కపెల్లి శ్రీనివాస్, వెంకటాపురం రవి, వెంకట్రావుపేట గణేష్, కల్వకుంట స్వామి, ఎర్రవల్లి శ్రీనివాస్, కొమ్ము రవీందర్, పిన్నింటి దాసు, చిట్యాల రమేష్, ఐనపూర్ రాజు, కొమ్ము ఎల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

రాయపోల్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి: దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన మంగలి యాదగిరి ఇటీవల మృతిచెందారు.వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు స్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సింలు,కుమార్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయపోల్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి దౌల్తాబాద్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు పిజిటి ఫిజిక్స్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 సంవత్సరం వరకు తాత్కాలిక పద్ధతి ప్రకారం నియామకం చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి పోస్టు విద్యార్హత ఎంఎస్సీ ఫిజిక్స్, బీఈడీ చేసిన అభ్యర్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 29 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కాగా డెమో ద్వారా అభ్యర్థుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

వ్యాధి రాకుండా..టీకాలు

పాపన్నపేట,అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): గాలికుంటు వ్యాధి రాకుండా పశు సంవర్ధక శాఖ అధికారులు గాంధారిపల్లి గ్రామంలో శనివారం సుమారు 86 పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేశారు.టీకా రోగ నిరోధక శక్తి సామర్థ్యాన్ని గుర్తించేందుకు ముందుగా రక్త నమూనాను సేకరించారు.ఇందులో భాగంగా వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సంగారెడ్డి సహాయ సంచాలకులు పవన్ కుమార్,మండల పశువైద్యాధికారి సౌమ్య రెడ్డి,జూనియర్ వెటర్నరీ అధికారి సతీష్ కుమార్,సిబ్బంది ఖాజా సలావుద్దీన్, శివాజీ, సురేష్, భూపాల్, యాదయ్య, బాలరాజ్, సయ్యద్,పశుపోషకులు తదితరులు ఉన్నారు.

మంచినీటి ట్యాంకుల శుభ్రతపై శిక్షణ

సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి అక్టోబర్ 26.
పుల్కల్ మండల్ మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా తాగునీటి గ్రామ సహాయకులు

చూడాలని గ్రామీణ మంచినీటి అధికారి . రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి గ్రామ సహాయకులకు శిక్షణ ఇవ్వడం సంతోషకరమ న్నారు. కార్యాల యంలో మంచినీటి సహాయకులకు రేపటి వరకు శిక్షణ ఉంటుందన్నారు. శనివారం.జరిగిన శిక్షణా సదస్సులో డీఈ మాట్లాడుతూ.. మంచి నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల లు, నల్లాలు లీకేజీ లేకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ శుభ్రతపై, చేతిపంపు ఎలా పరిశుభ్రంగా ఉంచాలి. చేతి పంపు సింగల్ ఫేస్ త్రి ఫేస్ మోటర్ స్టార్టర్ రిపేర్ మరమ్మత్తులు ఎలా చేపట్టాలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రంలో శిక్షకులు, మంచినీటి సహాయ సిబ్బంది. విలేజ్ వాటర్ మెయిన్స్ ఏఈ నాగసాయి ఎంపీ ఓ శ్రీకాంత్ .పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

– ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి

చేవెళ్ల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి ఏ టి యు సి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో 1920 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని బ్రిటిష్

వాళ్ళు భారతదేశాన్ని పరిపాలిస్తున్న తరుణంలోనే ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని ఆ రోజు నుంచి ఈరోజు వరకు నిరంతరం కార్మికుల పక్షాన కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో కార్మిక చట్టాలను తీసుకువచ్చిన గొప్ప చరిత్ర ఒక్క ఏఐటీయూసీకే దక్కుతుందని అన్నారు. ఈనెల 31 వ తేదీన చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికులు కర్షకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దప్పు శివయ్య ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష విరాళం

.ఎస్సై శ్రీకాంత్ కు నగదు అందజేస్తున్న నాయకులు.

ప్రజా జ్యోతి,అక్టోబర్26. తలకొండపల్లి : తలకొండపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ముందుకొచ్చింది. శనివారం మిషన్ భగీరథ మాజీ ఉప చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ. 1,00,000

రూపాయలు స్థానిక నాయకులచే ఎస్సై శ్రీకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు చాలా ముఖ్యమైందని అన్నారు. నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలిపారు.వాహనాల రాకపోకలు, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని కోరారు. ఉప్పలట్టస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
వారి వెంట నాయకులు కండె జగదీశ్వర్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, పెరుమళ్ళ ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్లపోతుగంటి యాదయ్య,కటికల శేఖర్, మాజీ ఎంపీటీసీ జంగయ్య,చలిచీమల మల్లేష్,పోతుగంటి మల్లేష్, పేరుమల శీను,పొన్నగంటి రవికుమార్,విటల్, పోతుగంటి వెంకటయ్య, దశరథ,నూకం కోటీశ్వర్ కటికల పాండు,కటికేల మధు,రొయ్యల యాదయ్య,ఇట మోని సత్తయ్య, ఇటమోని వెంకటేష్, బొజ్జం మల్లేష్, బొజ్జం మహేష్,శ్రీరాములు, మహేష్,ప్రశాంత్,డాక్టర్ రవి,దీప్లా,కర్ణ,రవి తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హామీ
జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1 ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం
శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు.శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టి యు డబ్ల్యూ జె) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని,ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు.ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు.చందానగర్ సర్వే నెంబర్ 152లో 1ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని,సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని,సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్,కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

పేదల పాలిట సంజీవని సీఎం సహాయ నిధి

షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

కేశంపేట, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): పేదల ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును ఇస్తున్నదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి చెందిన బడ్క పూజకు లిరూ.2లక్షల 50వేలు,తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన అల్వాల తిరుపతయ్యకు 2లక్షల 50వేలు, విలువజేసే ఎల్వోసీని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి శనివారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తున్నదని, ఎటువంటి కష్టమొచ్చినా తానున్నాన్న భరోసాను ఇస్తున్నదన్నారు.ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా వైద్యం కోసం సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెదురువెల్లి భాస్కర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, అనుమగళ్ళ రమేష్, దిద్దెల ముత్యాలు,రామకృష్ణ,

ఖాజాపాషా, హరి ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, బడ్క తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరదనీటి నాలా సమస్య పై జోనల్ కమిషనర్ తో భేటీ

సానుకూలంగా స్పందన, కాలనీ వాసుల నిర్ణయాలను పరిగణన లోకి తీసుకుంటామని హామీ
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా వర్షం పడిన ప్రతిసారి

ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు పడుతున్న లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వర్షపు నీటి నాలా సమస్య పై లింగంపల్లి కంటోన్మెంట్ కార్పొరేటర్ ఎల్లేష్,స్థానిక కాలనీ వాసులతో కలిసి వెళ్ళి జోనల్ కమిషనర్ ని కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అలాగే కాలనీ వాసుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలని వారు కోరారు, ఉన్న నాలా విస్తరణ చేయకుండా డ్రెయిన్ మళ్లింపు పనుల వల్ల స్థానిక కాలనీ ప్రజలు ఇబ్బంది పడతారని సరైన ప్రణాళిక తో పనులు చేపట్టాలన్నారు, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పందిస్తూ తప్పకుండా శాశ్వత పరిష్కారం దిశగా కాలనీ వాసుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుని, కాలనీవాసులకు ఇబ్బందులు జరగకుండా పనులు నిర్వహిస్తామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి కాలనీవాసులు కృష్ణా రెడ్డి, సుదర్శన్ రావు, రాజిరెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన

–కరన్ కోట్ పోలీస్ స్టేషన్ లో మారుతీ స్కూల్ విద్యార్థుల సందడి
–పోలీసుల విధివిధానాలపై అవగాహన కల్పించిన ఎస్సై

తాండూర్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి:– పోలీసు వ్యవస్థ పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలం కరన్ కోట్ ఎస్ఐ విఠల్

రెడ్డి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం రోజు గౌతపూర్ గ్రామ సమీపంలో కొనసాగుతున్న మారుతి హై స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈనెల 21న నిర్వహించిన పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం రోజు మారుతి హై స్కూల్ విద్యార్థులకు అవకాశం కల్పించామని చెప్పారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్సై) బాధ్యతలు, ఫిర్యాదుల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన రిసెప్షన్ పనితీరు, కోర్టు విధులు నిర్వహించే (కోర్ట్ డ్యూటీ) , స్టేషన్ రైటర్ , సెక్షన్ ఇంచార్జి బాధ్యతలు, వెపన్స్ వినియోగం, నేరస్తుల గది వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని ఎస్సై విఠల్ రెడ్డి వివరించారు. అంతేకాకుండా పోలీసు వ్యవస్థపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను అదుపులో పెట్టేందుకు పోలీసు వ్యవస్థ పని చేస్తుందని వివరించారు. అంతేకాకుండా బాలికలు మహిళలు చిన్నపిల్లలు ప్రజల రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం నిఘాపెడుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ లు, విద్యార్థులు ఉన్నారు.

జనావాసాలకు దూరంగా ఫైర్ ట్రాకర్స్ విక్రయాలు చేపట్టాలి

–పోలీస్,అగ్నిమాపక శాఖల ద్వారా అనుమతులు తప్పనిసరి
–నిబంధనలకు విరుద్ధమైతే చర్యలు తప్పవు
–తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి

తాండూర్ అక్టోబర్ 26ప్రజా జ్యోతి :– ఈనెల 31న జరుపుకునే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసి ఫైర్ ట్రాకర్స్ దుకాణాలకు పోలీస్,అగ్నిమాపక శాఖల ద్వారా అనుమతుల సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి వ్యాపారస్తులకు సూచించారు. ఫైర్ ట్రాకర్స్(తపాకుల) విక్రయాల దుకాణాలను ఏర్పాటు చేసే వ్యాపారస్తులు జనావాసాలకు దూరంగా సురక్షితమైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకునేందుకు మాత్రమే పోలీస్ శాఖ అనుమతులు ఇస్తుందని చెప్పారు. పోలీస్ శాఖతోపాటు అగ్నిమాపక శాఖ ద్వారా అనుమతులు తీసుకొని దుఖాణాల వద్ద తగిన భద్రత ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి దుకాణం వద్ద నీళ్ల తో కూడిన డ్రమ్ము, ఇసుక, ఫైర్ సేఫ్టీ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏ విధమైన అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా దుకాణాలను ఏర్పాటు చేస్తే అట్టి దుకాణాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం

దోమ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం కేసిలమ్మ తండా ఎంపిపిఎస్ స్కూల్లో ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం

ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చందు ముదిరాజ్ మాట్లాడుతూ...12 సంవత్సరాలుగా ఇదే స్కూల్లో సంధ్యారాణి టీచర్,స్వాతి టీచర్ పనిచేస్తూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ విద్యార్థుల ను గురుకుల,రెసిడెన్షియల్ స్కూల్ లలో అడ్మిషన్స్ మరియు ఉద్యోగాల రీత్యా ఆర్మీ,కానిస్టేబుల్స్ మరియు ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత వీరిద్దరికీ చెందుతుందని కొనియాడారు. అనంతరం వీరిని శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్, స్కూల్ హెచ్ యం నౌసిన్ ఉపాధ్యాయురాలు ఇందిరా మరియు మాజీ సర్పంచ్ హరి చందర్,రెడ్యా, ఖదీర్,రవి,దేవి, కవిత, చందర్,గోవింద,హన్యనాయక్,మరియు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



నాటుసారా స్వాధీనం ఒకరిపై బైండోవర్ కేసు నమోదు

ఈనెలరోజుల్లో 07 కేసులు నమోదు
ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్ భాస్కర్

బషీరాబాద్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి
నాటు సారా తయారీ, అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు కేసునమోదు అవుతాయని, బషీరాబాద్ మండలంలో ఈనెల రోజులో ఏడు కేసులు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్ భాస్కర్ తెలిపారు.వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్ భాస్కర్ ఆదేశానుసారంగా బషీరాబాద్ మండలం బొజ్యనాయక్ తాండలో శుక్రవారం రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో ఎస్ఐ మహేష్, కానిస్టేబుల్ సుల్తాన్ అహ్మద్, నమ్మదగిన సమాచారంతో కిషన్ తండ్రి ధర్యానాయక్ ఇంట్లో రెండు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. వారిని శనివారం రోజు కానిస్టేబుల్ సుల్తాన్ అహ్మద్ తాసిల్దార్ వెంకటేష్ ఎదుట బైండోవర్ చేశారు.ఈ సందర్భంలో ఎక్సైజ్ సూపరిండెంట్ మాట్లాడుతూ తండాలలో గ్రామాలలో ఇకముందు నాటుసార తయారుచేసి అమ్మితే రెండు లక్షల జరిమానా విధించడం జరుగుతుంది మరియు పిడి కేసులు నమోదయితయని అన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

జమ్మికుంట, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి :
హైదరాబాద్ ఆదిబట్లలో వచ్చే నెల 3న జరిగే ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల మహా సమ్మేళనంలో బీసీ, ఎస్సీ/ఎస్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం

చేయాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సందీప్, రవితేజ ,ప్రేమ్ సాగర్ ,మహారాజ్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ/ఎస్టీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అనే ఈ ఐదింటిని అందజేయడానికే ధర్మ సమాజ పార్టీ అనే రాజకీయ వేదిక వచ్చిందన్నారు. మన హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలన్నారు.

నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి

హుజురాబాద్, అక్టోబర్ 26,ప్రజాజ్యోతి :
హుజురాబాద్ జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కరీంనగర్ జిల్లా మానకొండూరు

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం విజ్ఞప్తి చేశారు. ఎల్ఎండిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందించారు. గత రెండు రోజుల క్రితం ఇదే విషయమై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు సైతం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో-కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణలు మాట్లాడుతూ, నివేశన స్థాలాలకు సంబంధించి కోర్టు కేసు సమస్యను పరిష్కరించాలన్నారు. ఈఎన్సి సర్టిఫికెట్ ఇప్పించాలని కవ్వంపెల్లికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఆయన సానుకూలంగా స్పందించి హుజురాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాలకు సంబంధించి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హడాక్ కమిటీ సభ్యులు వేల్పుల సునీల్, పోతరాజు, సంపత్ పాల్గొన్నారు.

మెట్ పల్లి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు

మెట్ పల్లి మండలం, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి:
పట్టణంలోని ఏఐటియుసి మున్సిపల్ కార్మిక రంగం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్, కార్యదర్శి వి జైపాల్ రెడ్డి మెట్పల్లి మున్సిపల్ కార్మికులను కలిసి సమావేశమై చర్చించి సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కార్మికులకు గత ప్రభుత్వం పెంచిన 1000 రూపాయలు ఏడు నెలల బకాయిలు చెల్లించాలని ఈ.ఎస్.ఐ తక్షణమే అమలు చేయాలని వారికి ఇవ్వాల్సిన పనిముట్లు పారాలు, చీపిరిలు, సబ్బులు, బూట్లు, బ్లౌజులు, వెంటనే ఇవ్వాలి అలాగే

వీరికి జీతాలు ఐదవ తారీకు లోపు జీతాలు ఇవ్వాలి రెవెన్యూ కు సంబంధం లేకుండా కార్మికులందరికీ హెడ్ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి, పండగ సెలవులు డి ఎం ఏ సర్క్యులర్ ప్రకారం అమలు చేయాలి అలాగే క్యేటరింగ్ ల వారీగా ఉద్యోగులుగా గుర్తించాలి పై సమస్యల మీద తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఉస్మాన్, నాయకురాలు మధురమ్మ, మున్సిపల్ కార్మిక అధ్యక్షులు బి లక్ష్మణ్, ఎల్ శ్రీకాంత్, టి సుమన్, వాజిద్, ఇతర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు వార్డ్ అధికారుల ఆందోళన

హుజురాబాద్, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి :
వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ వార్డ్ అధికారి మామిళ్ల జయరాములు పై మున్సిపల్ చైర్ పర్సన్ భర్త విశ్వేశ్వర్ దాడి చేయడాన్ని నిరసిస్తూ హుజురాబాద్

మున్సిపల్ కార్యాలయం ముందు వార్డు అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మున్సిపల్ చైర్ పర్సన్ భర్త విశ్వేశ్వర్ కు సంబంధించిన వివాదాస్పదమైన ఫైల్ పై సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో తిరస్కరించాడని జయరాం అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైల్ పై సంతకం పెట్టనని తెలపడంతో వార్డు ఆఫీసర్ పై దుర్భాషలాడుతూ దాడి చేయడం వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వేశ్వర్ అహంకారపూరితంగా మున్సిపల్ మేనేజర్ సమక్షంలోనే జయరాములు పై దాడి చేయడం వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే విశ్వేశ్వర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కఠినమైన రక్షణ చట్టం తీసుకురావాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు సాయి, కిషోర్, బాలాజీ, మధు, శరత్ కుమార్, రాజు, మమత, చందన, రాజేశ్వరి, లీలా, సమత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్త నరేందర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నజర్

అధిష్టానం పిలుపు మేరకు హుటాహుటిన ఢిల్లీకి పయనం

పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారంలో ముందు వరుసలో నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది.నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగీ తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు.పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు. న్యాయవాదులు,మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బర్రిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం

2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడముతో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై పోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమయింది. నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకే నని.. భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా..

- మా ముఖ్యమంత్రి, మంత్రులపై కౌశిక్ వ్యాఖ్యలు అర్థరహితం
- ముఖ్యమంత్రి, మంత్రుల మీద అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు
- పార్టీ మారిన ఎమ్మెల్యేల పట్ల మాట్లాడే ఎంఎల్ఏ మొగోడా?
- నిజంగా కౌశిక్ రెడ్డి మొగోడే అయితే రాజీనామా చేసి మళ్లీ గెలిచి చూపించు
- మా ముఖ్యమంత్రి, మంత్రులపై కౌశిక్ వ్యాఖ్యలు అర్థరహితం
- దళితులకు అన్యాయం చేసింది నీవు కాదా.?
- మార్కెట్ కమిటీల చైర్మన్ నియమించడంలో వివక్ష చూపెట్టావ్
- హుజురాబాద్ లో నీ అరాచకాలు సాగవు
- ఆరోపణలు తప్ప.. అభివృద్ధిపై ధ్యాస లేదు
- ఎంఎల్సీగా ఉన్న సమయంలో ప్రజలకు నీవు చేసింది శూన్యం
- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్
- కౌశిక్ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన వోడితల

హుజురాబాద్, అక్టోబర్ 26,ప్రజాజ్యోతి :
నిరుద్యోగుల ఉసురుపోసుకొన్నది బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార తీరు పై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ తీవ్ర ఆగ్రహన్ని వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి,మంత్రుల మీద అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, పార్టీ మారిన ఎమ్మెల్యేల పట్ల మాట్లాడే ఎంఎల్ఏ నిజంగా కౌశిక్ రెడ్డి మొగోడు అయితే హుజురాబాద్ నియోజకవర్గంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలిచి చూపించాలన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక స్కాంలు చేస్తే,10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక స్కీములు ప్రవేశపెట్టిందని అన్నారు. పదేపదే ప్రెస్ మీట్లు పెట్టి కాంగ్రెస్ నాయకుల పై మాట్లాడితే పెద్ద లీడర్ అవుతానని అనుకోవడం కౌశిక్ రెడ్డి భ్రమ అని.. కెసిఆర్, కేటీఆర్ మెప్పు పొందడానికి ఇలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. గతంలో తాను చెప్పినట్టుగా కౌశిక్ రెడ్డి ఒక బ్లాక్మెయిల్ స్టార్ అని సూసైడ్ పేరు చెప్పి హుజురాబాద్ లో గెలిచాడని అన్నారు. హుజురాబాద్ మార్కెట్ విషయంలో ఇక్కడి ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని చేశాడని, దళితుల పట్ల వివక్ష చూపెట్టడానికి కేవలం ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకున్నాడని,ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వేయకుండా...పూర్తి స్థాయిలో దళిత బంధు ఇవ్వకుండా అన్యాయం చేశాడని ఆరోపించారు. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా రెండు సంవత్సరాలు ఉండి ఇక్కడ ప్రజలకు అభివృద్ధి కూడా చేయలేదని.. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాను హుజురాబాద్ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని అన్నాడు. అధికారంలోకి వచ్చిన పది నెలలలోపే తాము 10 కోట్ల నిధులను అభివృద్ధి చేసి చూపెట్టామని.. హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు 30 లక్షలు కేటాయించామని. అలాగే ఏల్లుగా ఎదురుచూస్తున్న టువంటి హుజురాబాద్ గ్రౌండ్ ట్రాకర్, ధమ్మక్కపేట గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కారం చేస్తున్నామని. త్వరలోనే వాటన్నిటికీ సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇస్తామని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఉసురుపోసుకున్న పార్టీ బిఆర్ఎస్ అని. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు తాను వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ చేయలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే రుణమాఫీ చేసిందని. సాంకేతిక కారణాల వలన ఆగిన వారికి త్వరలోనే చేస్తామని ఉద్ఘటించారు.

పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

జమ్మికుంట, అక్టోబర్26,ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే చెల్లించాలని జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ నిరసన

తెలిపి తహశీల్దార్ రమేష్ కి వినతిపత్రం అందజేశారు..ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6500 పైగా పెండింగ్ లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ లు పెండింగ్ లో ఉన్నాయి అని, వాటిపైన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టిన దాఖలాలే లేవని, డిగ్రీ కళాశాల యజమాన్యాలు కళాశాలలకు బంద్ చేసి ధర్నా నిర్వహిస్తే కొంత విడుదల చేస్తానని హామీ ఇచ్చిన పరిస్థితి ఉంది కానీ ఇంతవరకు దానిని అమలు చేయకపోగా కనీసం ఆ అంశంపై చర్చ కూడా పెట్టలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్న కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నేరెక్కినట్టుగా వ్యవహరిస్తున్నారు.. తక్షణమే పెండింగ్ ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు... లేనియెడల రానున్న రోజుల్లో మంత్రుల ఎమ్మెల్యేల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు కలకోట అఖిల్, సందేశ్, సిద్దిక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు...

రామగుండంను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , అక్టోబర్ 26(ప్రజాజ్యోతి)
రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 11 వ డివిజన్ ఫైవ్ ఇంక్ లైన్ చౌరస్తా సమీపంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.45 కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ గోదావరిఖని పట్టణం ను అభివృద్ధి చేయడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికి గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు గా ఉందన్నారు.ఎలాంటి అవినీతికి తావులేకుండా రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అన్ని డివిజన్ల ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఇప్పటికే ఇచ్చిన హామీలలో 5 హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రామగుండం అర్బన్ అథారిటీ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాజ్ ఠాకూర్ వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సన్మానం

జమ్మికుంట, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి :
వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచి

మొదటిసారిగా జమ్మికుంటకు ఓ శుభకార్యానికి హాజరు కాగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.మున్నూరు కాపు సంఘం వర్ధిల్లాలని.. ఆది శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, మేడిపల్లి రవీందర్, పొనగంటి సారంగం, ధర్మారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, నాయకులు ఆకుల నారాయణ, కామిశెట్టి మల్లయ్య, పొనగంటి రవీందర్, పొనగంటి విష్ణు, మధు, రమేష్, తిరుపతి, ఉపేందర్, సతీష్, సురేష్, కుమార్, ఏబూసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్ రూరల్, అక్టోబర్26, ప్రజాజ్యోతి.
రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి తక్కువ ధరకే విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజ

కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ సూచించారు.శనివారం కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్ల,మొగ్దుమ్ పూర్, చెర్లబుత్కూర్,తహేర్ కొండాపూర్,దుబ్బపల్లి,జూబ్లీ నగర్,నగునూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో రైతులు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు.ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాల్లో విక్రయించాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి,కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి,ఆయా గ్రామాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాహితుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ బి.సత్యప్రసాద్

ప్రజా జ్యోతి: జగిత్యాల్, అక్టోబర్ 26 :
శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లో నష్ట పోయిన భూములకు 18 కోట్లు మంజూరు కావడం జరిగింది.

ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపులో భాగంగా చెగ్యం గ్రామంలో 126 కుటుంబాలకు 45 మందికి 6,49,46,792/-నష్టపరిహార చెక్కులు గౌరవ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ద్వారా చేయించడం జరిగిందని, అట్టి చెక్కులను ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. మరియు అదేవిధంగా 14 కళ్యాణ లక్ష్మి చెక్కులు రూ 14,01,624/- అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ, ఏఎంసీ చైర్మన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు ఇప్పుడా ఇచ్చేది

చీరల పంపిణీ అన్ని వర్గాలకు అందజేయాలి
మండల బిజెపి అధ్యక్షులు భోగి కృష్ణయ్య

చంద్రుగొండ, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి:
బతుకమ్మ వెళ్ళింది దసరా పండుగ సంబరాలు ముగిశాయి దీపావళి కూడా వస్తుంది ఇప్పుడా బతుకమ్మ చీరలు పనిచేయదని చంద్రుగొండ మండల బిజెపి అధ్యక్షులు భోగి కృష్ణ విమర్శిస్తున్నారు. సందర్భంగా మండలంలో బతుకమ్మ చీరలో పంపిణీని

శనివారం బిజెపి మండల అధ్యక్షుడు బోగి కృష్ణయ్య సందర్శించి విలేకరులతో మాట్లాడారు. బతుకమ్మ ముగిశాక చీరలు పంపిణీ ఏమిటని అది కూడా డ్వాక్రా మహిళలకు మాత్రమే ఇవ్వటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. 18 సంవత్సరాల నిండిన ఎస్టీ మహిళలకు కూడా పంచుతున్నారని మిగిలిన వారు అర్హులు కారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే బతుకమ్మ చీరలు అన్ని వర్గాల మహిళలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేవైఎం అధ్యక్షులు భూక్యరాంపండు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించిన ఎంఈఓ

చంద్రుగొండ, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి: విద్యార్థుల సామర్థ్యాన్ని మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని తిప్పనపల్లి తండా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా విద్యాశాఖ మండల అధికారి ఎం సత్యనారాయణ సందర్శించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల నుండి పాఠ్యాంశాల వారీగా ప్రశ్నలు సంధించి వారి నుండి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి

వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ వీరన్న, ఉపాధ్యాయుడు నాను, సిఆర్పి శ్రీను ఉన్నారు.

'ఓపెన్ స్కూల్' ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాల్వంచ, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి :
తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ లో ప్రవేశాలకు అక్టోబర్ 31వ తేది వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐ కో ఆర్డినేటర్ జి. భాస్కర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారు, గృహిణిలు, వ్యాపార రంగంలో ఉన్నవారు, ఉద్యోగంలో ప్రమోషన్స్ పొందగోరేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9866806532 నంబర్ ను సంప్రదించాలని తెలియజేశారు.

మండల నూతన పశువైద్యాధికారిగా జెట్టి వివేక్ బాధ్యతలు

ఆళ్ళపల్లి.అక్టోబర్26.ప్రజాజ్యోతి
మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో శనివారం పశువైద్యాధికారిగా జెట్టి వివేక్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన రోజు మండల కేంద్రానికి చెందిన రైతు మద్దెల వెంకటేశ్వర్లు గేదె ఈనుటకు ఇబ్బంది పడుతున్న పరిస్థితి తెలుసుకొని చికిత్సను అందించి గేదెల దూడను సురక్షితంగా సంరక్షించడం

జరిగింది. ఈ సందర్భంగా పశువైద్యాధికారి వివేక్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ తనపై ఉంచిన బాధ్యతను నిర్వర్తిస్తానని, అన్నారు. పశువులు ఏదైనా అనారోగ్యానికి గురైతే నేరుగా మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రానికి తీసుకురావాలని ఒకవేళ తీసుకురావాలని పరిస్థితి ఉంటే ఆ సిబ్బంది సంప్రదిస్తే అక్కడికి వచ్చి వైద్యం అందించడం జరుగుతుంది తెలిపారు కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రోళ్ళకంటి రమేష్ బాబు లైవ్ స్టాక్ అసిస్టెంట్ దనపు గణేష్ ఆఫీస్ సబార్డినెంట్ గోపాలమిత్రలు సయ్యద్ యునుస్ పాషా , కొమరం సుధాకర్ , కొమరం నారాయణ మైత్రిలు సర్వ సంపత్ , గొగ్గేల సుజాత , ఇర్ప నాగేశ్వరరావు పాల్గొన్నారు

క్వింటాలు పత్తికి మద్దతు ధర రూ.15 వేలు ఇవ్వాలి.

మండలంలో చిల్లర కౌంటర్లు ఎత్తివేయాలి.
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు డిమాండ్..!

టేకులపల్లి,అక్టోబర్26,ప్రజా జ్యోతి :
క్వింటాలు పత్తికి మద్దతు ధర రూ.15వేలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కార్యదర్శి

ధర్మపురి వీర బ్రహ్మచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల కార్యదర్శి మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు పంట వేసి అతివృష్టి కి అనావృష్టి కి గురై పంటలు అనుకునేంతగా దిగుబడి రాక రైతులు అప్పులు పాలవుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు గిట్టుబాటు ధర లేక అతి తక్కువ రేటుకు పంటలు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారు అని తెలిపారు. రైతులకు మేలు చేస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కాలయాపన చేస్తూ రైతుల సమస్యలను మర్చిపోయారని ఆరోపించారు. ఇప్పటికే రైతు భరోసా ఎగ్గొట్టారని రైతులకు రుణమాఫీ సగం మందికి కూడా కాలేదని వారు తెలిపారు. తక్షణమే రైతు రుణమాఫీ చేయాలని రైతు భరోసా రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని పంటలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బీమా, పంటలకు భీమా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే మండల కేంద్రంలో, గ్రామాలలో పత్తి చిల్లర కౌంటర్ల ద్వారా ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని అట్టి వారిపై వెంటనే చర్యలు తీసుకొని చిల్లర కౌంటర్లను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు జరుపుల సుందర్,మండలనాయకులు బి.పంతులు,బి. లింగ,ఏ.నాగయ్య తదితరులు పాల్గొన్నారు .

అయోడిన్ లోపారుగ్మతులపై అవగాహన

టేకులపల్లి,అక్టోబర్ 26,ప్రజాజ్యోతి :
మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో శనివారం టేకులపల్లిలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతల పై అవగాహన కల్పించి అనంతరం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మానవ శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని అయోడిన్ లోపం వల్ల ముఖ్యంగా స్త్రీలలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, గర్భవతుల్లో, పాలిచ్చే తల్లులకి ఎక్కువ అయోడిన్ అవసరం ఉంటుందని అయోడిన్ లోపం వల్ల అధిక బరువు గర్భధారణ లో లోపాలు,గర్భస్రావం నిర్జీవ జననం పుట్టిన శిశువుకి మెదడు అభివృద్ధిలో లోపాలు తద్వారా పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం జ్ఞాపకశక్తి తగ్గడం చదువుల్లో ఆటల్లో ప్రతిభ చూపలేకపోవడం పుట్టుకతో చెవుడు,మూగతనం మరుగుజ్జుతనం, కండరాలు బిగిసుకుకపోవడం, జుట్టు ఊడిపోవడం,కిడ్నీ సమస్యలు, కాలేయ సమస్యలు,గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కనుకనే భారత ప్రభుత్వం అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు నిర్ధారించే లోగో ఉన్న ఉప్పు ప్యాకెట్ మాత్రమే కొనుగోలు చేయాలని దీనితోపాటు సహజంగా అయోడిన్ లభించే ఆహార పదార్థాలైన సముద్రపు చేపలు, రొయ్యలు గుడ్లు, పాలు, పాల పదార్థాలు అన్ని రకాల తాజా

ఆకుకూరలు,కాయకూరలు తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కూడా అయోడిన్ లోపం రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతు , ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు,ఆరోగ్య సహాయకురాలు సులోచన,చంద్రకళ,స్టాఫ్ నర్స్ సీత ,ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు లక్ష్మీ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇదిగో ఈ చెట్టే.. మాకు బొమ్మ చూపిస్తుంది

ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్కు కారణం ఇదే
అపోహనా.. నిజమా.. తేల్చాలి..! : చెట్లు కొట్టేయాలని డిమాండ్

చంద్రుగొండ, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి:
ఆ చెట్లు ఏపుగా ఎదిగాయి. నీడను కూడా ఇస్తున్నాయి. హరితహారం లో వేసిన చెట్లు మాకు చల్లని నీడనిస్తున్నాయి అంతవరకు బాగానే ఉంది. ఆ చెట్ల నుండి ఎప్పుడైతే పూలు పూస్తున్నాయో అప్పుడే చిక్కులు

కూడా వచ్చాయి. సాయంత్రం అయితే చాలు ఆ చెట్టు యొక్క పూల నుండి చెడువాసన ఆ బజారులో వ్యాపిస్తుండటంతో అర్థం కాని పరిస్థితిలో ఎంపీడీవో కార్యాలయ వెళ్లే రహదారి కిరువైపులా నివాసముంటున్న వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా గత ప్రభుత్వంలో హరితహారం లో వేసిన చెట్లు ఇప్పుడు వారికి శాపంలా మారాయి. సాయంత్రం పూట చెట్ల పూల నుండి వచ్చే వాసన ఘాటుగా ఉంటూ చెడువాసన వస్తుండడంతో ఏంటా అని అర్థం చేసుకునే లోపే నరుకుల్ల లక్ష్మీనరసమ్మకు ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్కు గురైనట్లుగా వైద్యులు చెప్పారు. అప్పటికి కూడా వారు ఆ చెట్టు పూల నుండి వచ్చే వాసనే ఊపిరితిత్తుల వ్యాధికి కారణం అని తెలుసుకోలేకపోయారు. అదే క్రమంలో వారి కుమారుడుకి కూడా సాయంత్ర వేళలో ఒక రకమైన ఊపిరితిత్తుల సంబంధించిన ఇబ్బందులు కలుగుతుండడంతో ఆ చెట్టు నుండి వచ్చే వాసనేనని అనుమానించడం మొదలుపెట్టారు. ఈ విషయం అచుట్టుపక్కల వారికి తెలియడంతో ఇద్దరు ముగ్గురు తమ ఇళ్ల వద్ద పెరిగిన చెట్లను కొట్టివేశారు. అటుగా వెళ్లిన విలేకరులకు చెట్లు కొట్టేసిన దృశ్యం కనబడటంతో ఆరా తీయడంతో ఈ విషయం కాస్త బయటకు వచ్చింది. వాస్తవంగా ఆ చెట్టు నుండి వచ్చే ఘాటు వాసన వల్లనేనా అని తెలుసుకోవాల్సి ఉంది. ఆ చెట్టుకు ఏడ ఆకులు తో చెట్లు వేపుగా పెరిగి ఉండటంతో దానికి ఏడాకుల చెట్లని వారు చెప్పారు. ఏది ఏమైనాప్పటికీ ఆ చెట్ల వల్ల ఇబ్బంది ఉన్నదా లేదా అనే విషయం అధికారులు దృష్టి సారించి అది అపోహ అయితే వారికి అవగాహన కలిగించాలి వాస్తవం అయితే ఆ చెట్లను ఎక్కడున్నా తొలగించాలి.

రైతులు మునగ సాగు తో అదనపు ఆదాయం పొందవచ్చు

– ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి

పాల్వంచ, అక్టోబర్ 26, ప్రజాజ్యోతి :
రైతులు అంతర పంటగా మునగ సాగు తో స్థిరమైన

అదనపు ఆదాయం పొందవచ్చునని ఎంపీడీవో విజయ భాస్కర రెడ్డి సూచించారు. శనివారం పాండురంగాపురం, పాండురంగాపురం తండా, తవిసలగూడం గ్రామపంచాయతీ రైతులకు మునగ సాగుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. నీటి సౌకర్యం ఉన్న చిన్న సన్నకారు రైతులు, కొత్తగా వేసిన ఆయిల్ ఫామ్ తోటలో, ఇతర పంటలతో కలిపి మునగ సాగు చేయవచ్చని ఏడు నుండి ఎనిమిది నెలల లో పంట కోతకు వస్తుంది, ఆరు నెలలకు ఒకసారి కొమ్మలు కత్తిరించి వాటి ఆకులు, ఎండిన కాయల గింజల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. మునగ సాగుకు మొక్కల కొనుగోలు, నాటడం, నీరు పోసి సంరక్షించడం, ఊత కర్ర కట్టడానికి ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వమే ఒక ఎకరానికి రూ.1,22,391/- భరిస్తుందని కాబట్టి దీనిని అందరూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బొగ్గ నారాయణ, ఏవో శంభో శంకర, ఏపీఓ పోరండ్ల రంగా, ఏపిఎం రాంబాబు, ఈసీ పుల్లయ్య, ఏఈఓ అనురిక, కార్యదర్శులు ప్రభాకర్, విజయలక్ష్మి, కాలి, సంధ్య రాణి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీను, క్షేత్ర సాంకేతిక సహాయకులు వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బోడ అభిమిత్ర

జూలూరుపాడు:అక్టోబర్ 26, ప్రజా జ్యోతి
భారత విద్యార్థి ఫెడరేషన్ జూలూరుపాడు మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ గారికి విద్యారంగ సమస్యల మీ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బోడ అభిమిత్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంటర్మీడియట్,పారామెడికల్ కళాశాల యాజమాన్యాలు స్వయంగా కళాశాల బంద్ పెట్టి ఆందోళన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగత విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు

పోవాలంటే స్కాలర్షిప్ రాలేదు ఫీజ రియంబర్స్మెంట్ రాలేదు ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకోవాలని చెప్పేసి యాజమాన్యాలు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు విద్యార్థులకు ఇబ్బందులు పెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి కుటుంబాల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడ గట్టి బలమైన ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పి పవన్, కిషోర్, సాయి, ప్రశాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రూ.4.50లక్షలతో తాత్కాలిక పాఠశాల ఏర్పాటు

–భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :
ప్రతి విద్యార్థికి చదువే పునాది అని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్

అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండల పరిధిలోని పాత నారాయణరావుపేటలో గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక పాఠశాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ గ్రామంలో చిన్నారుల విద్యకు సంబంధించి ఇటీవల ఐటీడీఏకు వచ్చి గ్రామస్తులు తనను విన్నవించారని, గిరిజన బాల, బాలికలు చదువుపై ఎంతో ఆసక్తితో ఉన్నప్పటికీ వారికి సమీపంలో పాఠశాల లేకపోవడంతో పాటు జీపీఎస్ పాఠశాలలు దూరంగా ఉండటంతో ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఐటీడీఏ నుంచి రూ.4.50లక్షలు నిధులు మంజూరు చేయించి గ్రామంలో తాత్కాలిక పాఠశాలను ఏర్పాటు చేయించామన్నారు. ఇప్పుడు తానే స్వయంగా ఈ పాఠశాలను ప్రారంభించి విద్యార్థులకు విద్యావకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నిళ్లు తదితర విద్యాసామాగ్రిని అందజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే కోయబాష నేర్చుకునేలా అవగాహన కల్పించాలని, బాషా, సంస్కృతి, ఆచార వ్యవహారాలు తప్పనిసరిగా పిల్లలకు వివరించాలన్నారు. తల్లిదండ్రులతో ఇంట్లో, పాఠశాలలో తోటివారితో ఆదివాసీ బాషనే మాట్లాడుకోవాలని, పిల్లలు ఉన్నతంగా చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం బొజ్జిగుప్పలో పాతకాలపు మట్టితో కట్టిన ఇంటిని పరిశీలించి ఇలాంటి ఇంటి నిర్మాణం భద్రాచలంలోని ట్రైబల్ మ్యూజియంలో చేపట్టాలని మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామికి సూచించారు పాత నారాయణరావుపేటలో తాత్కాలిక పాఠశాలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి బాటలు వేసిన ఐటీడీఏ పీవోను గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, డీఈ హరీష్, ఏఈ రవి, నారాయణరావుపేట పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, సర్వేశ్వరదొర, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచ మార్కెట్ విస్తరణలో జిఆర్ఎం ఓవర్సీస్

– చిలీలోని సూపర్ మెర్కాడోస్ తో జిఎంఆర్ ఒప్పందం

ఖైరతాబాద్, అక్టోబర్26(ప్రజాజ్యోతి) : బాస్మతి బియ్యం ప్రఖ్యాత భారతీయ ఎగుమతిదారుగా ఎఫ్ఎంసిజి రంగంలో కీలకమైన జిఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ చిలీలోని సూపర్‌మెర్‌కాడోస్ సెంట్రల్ లిమిటెడ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం చేసుకుందని ఛైర్మన్ అతుల్ గార్గ్ పేర్కొన్నారు. ఈ

GRM
GRM Overseas Ltd.

సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూపర్‌మెర్కాడోస్ సెంట్రల్ సంస్థతో మా ఈ సహకారం ప్రపంచ విస్తరణ ప్రయత్నాలలో ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుందన్నారు. ఎందుకంటే ఇది సూపర్‌మెర్‌కాడోస్ సెంట్రల్ విస్తృత పంపిణీ నెట్‌వర్క్ ద్వారా చిలీ వినియోగదారులకు దాని ఫ్లాగ్‌షిప్ బాస్మతి రైస్ బ్రాండ్ తనోష్ ని పరిచయం చేసిందని, తనోష్ 1 కిలో, 5 కిలోల ప్యాక్‌లలో అందించబడుతుందన్నారు. ఒప్పందం ప్రకారం, సూపర్మెర్కాడోస్ సెంట్రల్ లిమిటెడ్ చిలీలోహజిఆర్ఎంహజిఓవర్సీస్ ఉత్పత్తులు ప్రత్యేక పంపిణీదారుగా వ్యవహరిస్తుంది. ఈ ప్రాంతంలో బలమైన ఉనికి నిరూపితమైన సామర్థ్యాలతో, సూపర్మెర్కాడోస్ సెంట్రల్ లిమిటెడ్,హజిఆర్ఎం మార్కెట్ వ్యాప్తిని పెంచడానికి దాని బ్రాండ్ మెరుగుపరచడానికి అవకాశముందని పేర్కొన్నారు. మేము చిలీలో మా వ్యాప్తిని మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ సహకారం మా అంతర్జాతీయ ఉనికిని విస్తరించేందుకు వినియోగదారులకు ప్రీమియం నాణ్యమైన ఉత్పత్తులను అందించడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది అన్నారు.తమ బ్రాండ్ ఉనికిని పెంపొందించడానికి భారతదేశం అంతటా వెలుపల ఉన్న వినియోగదారులతో దాని సంబంధాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన లక్ష్యంతో జతకట్టామని పేర్కొన్నారు.

నిన్న భార్యలు, ఇవాళ ఏకంగా పోలీసులు

మొదటిపేజీ తరువాయి..

ప్రవర్తించారని నిరసనకు దిగారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు నిరసనకు దిగారు. సాగర్ రోడ్డుపై ధర్నా చేపట్టారు.రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలంటూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలు రక్షించాల్సిన పోలీసులే ఏకంగా రో÷-డడెక్కుతున్నారు. వరంగల్ జిల్లా మమూనూరు క్యాంపులో మొదలైన ఆందోళన సెక్రటేరియట్ చేరింది. క్రమంగా రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లకు పాకుతోంది. అయితే ఇవాళ మామునూరు బెటాలియన్ ఆవరణలో ఏకంగా యూనిఫాం ధరించిన పోలీసులే నిరసనకు దిగారు. టీజీఎస్పీ వద్దు ఏక్ పోలీస్ ముద్దు, టీజీఎస్పీకో హఠావో.. ఏక్ పోలీస్ బనావో అంటూ నినాదాలు చేశారు. అటు నల్లగొండ జిల్లా అన్నెపర్తి బెటాలియన్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై కానిస్టేబుళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ రూరల్ ఎస్సై సైదాబాబును సస్పెండ్ చేయాలని నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా నోటికి వచ్చినట్టు మాట్లాడారని ఆరోపించారు. తక్షణమే సైదా బాబుని సస్పెండ్ చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అయితే బందోబస్తు విధుల్లో ఉన్న సైదాబాబు వద్దకు కానిస్టేబుళ్లు రావడంతో.. బెటాలియన్ అధికారులు అతడిని అక్కడిని నుంచి పంపించేశారు. ఏకంగా యూనిఫాంలో ఉన్న పోలీసులే ఆందోళనకు దిగడం హాట్ టాపిక్ గా మారింది. ఈ పరిణామం రాష్ట్ర పోలీసుశాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. చాలా కాలంగా ఈ విధానం అమల్లోనే ఉన్నా.. ఇప్పుడే పోలీసులు ఎందుకు ఆందోళన చేస్తున్నారనే చర్చ మొదలైంది. ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ల వద్ద ఇవాళ కూడా ఆందోళనలు చోటు చేసుకున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ... వ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు ఆందోళన చేశాయి. అటు మంచిర్యాల జిల్లా గుడిపేట్ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జిపై ఆందోళనకు దిగాయి. బ్రిటీష్ కాలం నాటి మాన్యువల్ ఇప్పటికీ నడుస్తోందని, దానిని రద్దు చేయాలని, తమిళనాడు లాంటి సంస్కరణలు తీసుకు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీసు బెటాలియన్లు 13 ఉన్నాయి. ఒక్కో బెటాలియన్ లో సగటున 1,500 మంది విధులు నిర్వర్తిస్తారు. ఇందులో 200 మంది జిల్లా కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తారు. మిగతా 1300 మంది బెటాలియన్ పరిధిలోని పోలీసు స్టేషన్లలో రొటేషన్ గా మూడు నెలల పాటు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. వీళ్లు ఇలా అన్ని పోలీస్ స్టేషన్లకు రొటేట్ అవుతూ ఉంటారు. అంటే ఒక్కో కానిస్టేబుల్ ఏడాదిలో కనీసం మూడు పోలీసు స్టేషన్లకు తిరగాల్సి ఉంటుంది. ఇలా తిరగడం వల్ల తమ భర్తలు కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని కానిస్టేబుళ్ల భార్యలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఒక్క జిల్లాలో మూడు నుంచి ఐదేండ్ల పాటు పనిచేసేలా వెసులు బాటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. మిగతా సివిల్ కానిస్టేబుళ్ల మాదిరిగానే తమకూ సెలవులు, బదిలీలు ఉండే విధానాన్ని తీసుకు రావాలని ఆ కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణ పోలీస్ బెటాలియన్లలో పనిచేసే కానిస్టేబుల్స్ చేస్తున్న ఆందోళనల పైన పోలీస్ శాఖ గుర్రుగా ఉంది. విధులను బహిష్కరించటం, రోడ్ల పైకి వచ్చి ఖాకీలే ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనగా పోలీస్ శాఖ భావిస్తోంది. ఈ పరిణామాన్ని ఏమాత్రం లైట్ తీసుకోకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. పోలీసు శాఖలో పనిచేస్తూ జన జీవనానికి ఇబ్బంది కలిగేలా రోడ్లపై వచ్చి ఆందోళన చేస్తున్న పోలీసులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైనట్లు సమాచారం. పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్‌కు సెలవుల విషయంలో పాత పద్ధతిని అనుసరిస్తామని ఇప్పటికే చెప్పినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఆందోళన చేస్తున్నారని పోలీస్ శాఖ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై తీవ్రమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా నిరసనలకు దిగిన కొంతమందిని పోలీస్ శాఖ ఇప్పటికే గుర్తించింది. కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వం అంటే గిట్టని కొన్ని రాజకీయ శక్తుల హస్తముందని పోలీస్ శాఖ అనుమానిస్తోంది. ఈ క్రమంలో బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై తెలంగాణ డీజీపీ జితేందర్ తీవ్రంగా స్పందించారు. క్రమక్షశిణతో కూడిన ఫోర్స్‌లో ఉంటూ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదన్నారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందన్నారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు.

గుస్సాడీ గురువు కనకరాజు మృతి

మొదటిపేజీ తరువాయి..

గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సొంతూరు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామం. ఆయన గత కొంత కాలంగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అనేక ఆసుపత్రుల్లో చూపించిన ప్రయోజనం లేకపోయింది. గుస్సాడీ నృత్యాన్ని కాపాడుతూ వచ్చిన వ్యక్తిగా పేరు ఉన్న కనకరాజుకు కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించింది. అప్పటి రాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును నవంబర్ 9న అందుకున్నారు. వందల మంది యువకులు ఆయన వద్ద గుస్సాడీ నృత్యం నేర్చుకొని శిష్యులుగా మారారు. గిరిజన బిడ్డలకు ఎంతో ఇష్టమైన గుస్సాడీ నృత్యానికి వన్నె తేవడమే కాకుండా పద్మశ్రీ అందుకొని తెలంగాణ ఖ్యాతిని మరింత పెంచిన కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు చేస్తామని ప్రకటించారు. గుస్సాడీ కళాకారుడు కనకరాజు మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

డ్రగ్స్ నిర్మూలనే ప్రధాన లక్ష్యం

– యువత మత్తుకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు – విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన కలిగివుండాలి
– విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: యాంటీ నార్కోటిక్ డిఎస్పీ హరీష్ చంద్రారెడ్డి

చేవెళ్ల అక్టోబర్ 25(ప్రజా జ్యోతి): డ్రగ్స్ నిర్మూలనే ప్రధాన లక్ష్యం అని విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని యాంటి నార్కోటిక్ డిఎస్పి హరిచంద్ర రెడ్డి అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అధ్యర్యంలో వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి అధ్యక్షతన యాంటి డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ నార్కోటిక్ డీఎస్పీ హరీష్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలన్నారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని, సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్‌కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని తెలిపారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించవలసిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాస్ రావు, గోపి, కళాశాల డైరక్టర్ సి. ఇంద్రసేనా రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తా

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని నరేందర్ రెడ్డి కి స్థానిక యువత అయ్యప్ప టెంపుల్ నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ (ఎంబీఎస్)అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు.ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. జమ్మికుంట కు విచ్చే సిన యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు.మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ వైఖరి వల్లనే పోలీసులు రోడ్డెక్కారు

మొదటిపేజీ తరువాయి..

ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డిలు ఆరోపించారు. హోంశాఖ నిర్వహిస్తోన్న రేవంత్ ఫెయిల్ అవ్వటంతోనే పోలీస్ కుటుంబాలు బయటకు వచ్చాయని చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో సబిత ఇంద్రారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఏక్ పోలీస్ వ్యవస్థపై సీఎం రేవంత్ మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 18రోజులకు 4రోజులు కుటుంబంతో గడిపే పాత పద్ధతిని కొనసాగించాలని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు రాష్ట్రంలో సర్వసాధారణంగా మారాయని అన్నారు. డీజీపీ స్థాయి అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రక్షకభటులే న్యాయం కావాలని రోడ్డు ఎక్కటం బాధాకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు రోడ్డు ఎక్కటం చరిత్రలోనే మెదటసారి అని చెప్పారు. ప్రజా పాలన అంటే.. ఇదేనా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. తెలంగాణలో హోంమంత్రి లేకపోవటంతోనే. కానిస్టేబుళ్ల బాధ ఎవరకి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. యూనిఫాం వేసుకుని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి తెలంగాణలో వచ్చిందని.. అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమని చెప్పారు. స్వాతంత్రం దేశంలో పోలీసులే నిరసన చేపట్టడం తొలిసారి అని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. పోలీసులతో ఇళ్లలో వివిధ పనులు చేర్పిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీస్ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వం కోరారు. సచివాలయం ముందు రోజూ ధర్నాలు జరగటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ఉందా అనే అనుమానం కలుగుతోందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుని పోలీసులకు న్యాయం చేయాలన్నారు. మీడియా ససమావేశంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు కూడా పాల్గొన్నారు.

ఐఎఎస్ అమోయ్ కుమార్ లీలలు

మొదటిపేజీ తరువాయి..

అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఎ÷-లాట్లను ఎకరాల్లోకి మార్చి అడ్డగోలు రిజిస్ట్రేషన్లు చేశారని, రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించారని వాపోయారు. 40 ఏళ్లుగా పొజిషన్‌లో ఉన్నా.. పోలీసు బలగాలతో వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు.సర్వే నెంబరు 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి ఉంది. శంకర్‌హిల్స్‌లో సుమారు 3,300 మంది ఎ÷-లాట్ ఓనర్స్ ఉన్నారు. నిందితులు దాదాపు రూ.30వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారు. మాకు జరిగిన అన్యాయంపై ఈడీకి ఫిర్యాదు చేశాం. ఐఏఎస్ అమోయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పెద్దల పాత్రపై దర్యాప్తు జరపాలి' అని బాధితులు ఈడీ అధికారులను కోరారు.

మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి

జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395 ను సవరించాలి
-అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి
-మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి.

హైదరాబాద్, అక్టోబర్26(ప్రజాజ్యోతి) : జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.

గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా, చంద్రశేఖర్, రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967